

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 149 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 28 సెప్టెంబర్ 2026 | వెల : 4/-

# కొత్తగా 41 బార్లకు దరఖాస్తుల ఆహ్వానం

## నేటి నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తుల స్వీకరణ

### దరఖాస్తుకు రూ.లక్ష రుసుము



హైదరాబాద్

క్యూర్ ఏరియా పరిధిలో 2బీ బార్లు 14, మిగిలిన మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో 27 కలిపి మొత్తం 41 బార్ల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. రూ.లక్ష రుసుముతో ఈనెల 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. క్యూర్ ఏరియా, కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు, మున్సిపాలిటీల్లో శివారు గ్రామాల విలీనంతో పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్తగా 2బీ బార్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. గ్రేటర్ హైదరాబాద్ జిల్లాలోని 2బీ బార్లకు రూ.44 లక్షలు, నిజామాబాద్ బోధన్ బార్‌కు రూ.42 లక్షలు, మిగిలిన 2బీ బార్లకు రూ.30 లక్షలు సంవత్సరానికి ఎక్సైజ్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని ఎక్సైజ్ శాఖ పేర్కొంది. గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి - మిగతా3లో

## ఆర్టీఐ పరిధి నుంచి 'లా అండ్ ఆర్డర్' శాఖకు

# మినహాయింపు..



- విజయ్ సర్కార్ సంచలన నిర్ణయం
- తమిళనాడులో కీలకమైన పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) విభాగానికి ఆర్టీఐ నుంచి మినహాయింపు
- ఇంటెలిజెన్స్, భద్రతా సంస్థగా వర్గీకరిస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్
- సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం ఈ వివాదాస్పద నిర్ణయం తీసుకుంది
- మత ఘర్షణలు, కస్టడీ మరణాల సమాచారంపై ఇకపై గోప్యత

## 'మేక్ ఇన్ ఇండియా'తో

# వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి సాధించాలి




- చిప్స్ నుంచి ఆయుధాల వరకు.. ఇక్కడే తయారు చేయగలిగితే బయట కొనడం ఎందుకు?: రాజ్‌నాథ్ సింగ్
- భవిష్యత్ యుద్ధాలు టెక్నాలజీ ఆధారితంగానే ఉంటాయన్న రాజ్‌నాథ్
- 5వ తరం యుద్ధాలకు భారత్ సిద్ధమవుతోందన్న రక్షణ మంత్రి
- రక్షణ రంగంలో కీలకమైన నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టామని వెల్లడి

# బరాజ్‌ల పునరుద్ధరణ ఖర్చు సర్కారుదే!



- వ్యయం భరించేందుకు నిర్మాణ సంస్థల విముఖత
- తొలుత వ్యయం తామే భరించాలని సర్కారు యోచన
- ఆ తర్వాత నిర్మాణ సంస్థల నుంచి రికవరీకి చర్యలు
- మేడిగడ్డ 7వ బ్లాక్ తొలగించాలా? ఎన్‌ఓఎఫ్ డ్యామ్‌గా మార్చాలా?
- ప్రభుత్వ పరిశీలనలో రెండు ప్రత్యామ్నాయాలు
- వచ్చే వానాకాలం నాటికి అన్నారం, సుందిళ్లను సిద్ధం చేసే యోచన

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది! పునరుద్ధరణ ప్రక్రియలో మరింత జాప్యం జరగకుండా నివారించడానికి ప్రభుత్వం ఈ మేరకు యోచిస్తోంది. వాస్తవానికి బరాజ్‌ల పునరుద్ధరణ వ్యయాన్ని పూర్తిగా నిర్మాణ సంస్థలే భరించాల్సి ఉంటుందని - మిగతా3లో



## భారత రైల్వేలో కొత్త శకం

- దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలును ప్రారంభించిన అమిత్ షా
- దేశంలో తొలిసారిగా పరుగులు తీసిన ఎల్ఎన్‌జీ రైలు
- సబర్మతిలో ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా
- డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించే టెక్నాలజీ
- భారీగా ఆదా కానున్న ఇంధన ఖర్చు, తగ్గనున్న కాలుష్యం
- ఈ పర్యటనలో రూ.1542 కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులకు శ్రీకారం

## అల్లకల్లోలంగా సముద్రం అప్పుడే స్విమ్మింగ్ చేయడం నాకిష్టం



- ఎస్ఐఆర్ దుమారం మధ్య రాహుల్ ఎక్స్ పోస్టు
- సీఈసీ తన పదవికి రాజీనామా చేయాలన్న ప్రియాంక గాంధీ
- సీఈసీ ఏకపక్షంగా వ్యవహరించారని విమర్శించిన కపిల్ సిబల్

# ఆశలు రేకెత్తించిన సెప్టెంబర్ వానలు



- పదేళ్లలో అతి తక్కువ వానలు.. రుతుపవనాల సీజన్‌లో 17% లోటు వర్షపాతం
- రాష్ట్రంలో సగటు సాధారణ వర్షపాతం 74.06 సెం.మీ.. ప్రస్తుతం నమోదైంది 61.53 సెం.మీ.
- దక్షిణాది జిల్లాల్లో తీవ్ర లోటు.. జోగులాంబ గద్వాలలో అత్యధికంగా 39% తక్కువ
- పంటల దిగుబడిపై నీలినీడలు..
- వర్షాల మధ్య విరామంతో శాస్త్రవేత్తల మల్లగుల్లాలు
- ఖరీఫ్ సీజన్‌లో 55 లక్షల ఎకరాల్లో వరి
- ఉత్తర తెలంగాణకు ఊరట

హైదరాబాద్

ఈసారి నైరుతి నిండా ముంచింది. రుతుపవనాలు తీవ్ర నిరాశకు గురిచేశాయి. గత పదేళ్లలోనే అత్యంత తక్కువ వర్షాలు నమోదైన సీజన్‌గా మిగిలింది. ఎల్‌నినో ప్రభావం, హిందూ మహా సముద్రంలో ఉష్ణోగ్రతల వ్యత్యాసంతో రాష్ట్రంలో తక్కువ వర్షాలు నమోదైనట్లు వాతావరణ శాఖ చెబుతోంది. మొత్తం మీద ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇప్పటివరకు వర్షపాతం గణాంకాలను పరిశీలిస్తే ఈ ఏడాది అతి తక్కువ వర్షాలు కురిశాయి. అయితే జూలైలో దాదాపు సాధారణ వర్షపాతం (ఎంత కురిసే అవకాశం ఉందో అంత) నమోదు కాగా, ఆగస్టులో ఏకంగా 38 శాతం లోటు ఏర్పడింది. - మిగతా3లో



## ఉగ్రవాదంపై భారత్ ఉక్కుపాదం

- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను గుర్తుచేసిన ప్రధాని మోదీ
- 138వ మన్ కీ బాత్ కార్యక్రమం
- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ
- భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని వెల్లడి
- జనగణనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపు

# ఓట్ల చోరీతో బీజేపీ పట్టుబడింది




- కేంద్ర ఎన్నికల కమిషనర్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు: మంత్రి ఉత్తమ్
- దేశం కోసం కష్టపడుతున్న రాహుల్‌ను ప్రధాని చేసేందుకు ప్రజలు చూస్తున్నారు
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ

హుజూర్‌నగర్

కేంద్రంలో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతూ పట్టుబడిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీ అనుబంధ సంస్థ కాదని.. ఓటు హక్కు ఏ రాజకీయ పార్టీకి చెందిన ఆస్తి కాదన్నారు. ఓటర్ల జాబితా సవరణ, - మిగతా3లో

## బోయింగ్ విమానాల్లో సాఫ్ట్ వేర్ లోపాలు..



- బోయింగ్ 737 మ్యాక్స్ విమానాల్లో కొత్త సాఫ్ట్‌వేర్ లోపం గుర్తింపు
- భారత్‌లో ఆకాశ ఎయిర్, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 96 విమానాలపై ప్రభావం
- ల్యాండింగ్ సమయంలో ఆటోమేటెడ్ గైడెన్స్ సిస్టమ్ ఆగిపోయే అవకాశం
- భద్రతకు ముప్పులేదని, శాశ్వత పరిష్కారంపై పనిచేస్తున్నామని తెలిపిన బోయింగ్

# బోయింగ్ విమానాల్లో సాఫ్ట్ వేర్ లోపాలు

ప్రముఖ విమాన తయారీ సంస్థ బోయింగ్ తమ 737 మ్యాక్స్ విమానాల్లో మరో సాఫ్ట్‌వేర్ లోపాన్ని గుర్తించింది. దీని ప్రభావం భారత్‌లో ఆకాశ ఎయిర్, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలు నడుపుతున్న సుమారు 96 విమానాలపై పడనుంది. ల్యాండింగ్ సమయంలో ఒకసారి విఫలమై, రెండోసారి వేరే మార్గంలో ప్రయత్నించే క్రమంలో (మిస్డ్ ల్యాండింగ్ అప్రోచ్) ఆటోమేటెడ్ ఫ్లైట్ గైడెన్స్ సిస్టమ్ పనిచేయడం ఆగిపోయే అవకాశం ఉందని బోయింగ్ వెల్లడించింది. పీటీఐ తన కథనంలో పేర్కొన్న వివరాల ప్రకారం, ఈ సమస్యపై బోయింగ్ గత నెలలోనే అన్ని 737 ఆపరేటర్లను అప్రమత్తం చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో పైలట్లు ఆటోమేషన్ తగ్గిపోవడాన్ని గమనించవచ్చని, దీన్ని సురక్షితంగా ఎలా ఎదుర్కోవాలో ఇప్పటికే ఉన్న విధానాలను బలోపేతం చేస్తూ మార్గదర్శకాలను పంచుకున్నట్లు తెలిపింది.



తాత్కాలిక నివారణ చర్యగా, 'మిస్డ్ అప్రోచ్' తర్వాత సిస్టమ్‌ను రీసెట్ చేయాలని ఆపరేటర్లకు సూచించింది. శాశ్వత పరిష్కారం కోసం తమ ఇంజనీర్లు ఒక సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను అభివృద్ధి చేస్తున్నారని బోయింగ్ ప్రతినిధి ఒకరు ధృవీకరించారు. భారత్‌లో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వద్ద సుమారు 53, ఆకాశ ఎయిర్ వద్ద 43 బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలు ఉన్నాయి. ఈ సమస్యపై ఆకాశ ఎయిర్ స్పందిస్తూ.. తమ విమానాల భద్రతకు ఎలాంటి ముప్పు లేదని, నిర్దేశిత విధానాలు, నియంత్రణ సంస్థల నిబంధనల ప్రకారమే సర్వీసులు కొనసాగుతున్నాయని స్పష్టం చేసింది.
ప్రపంచవ్యాప్తంగా బోయింగ్ 2,400కు పైగా 737 మ్యాక్స్ విమానాలను డెలివరీ చేసింది. మరోవైపు, ఎయిర్‌బస్ సంస్థకు చెందిన కొన్ని ఏ321నియో విమానాల ఫ్యూసిలేజ్‌పై సర్ఫేస్ ప్రొటెక్షన్ కోటింగ్‌కు సంబంధించి నాణ్యతా లోపాన్ని గుర్తించినట్లు కూడా ఈ నివేదికలో పేర్కొన్నారు. భారత్‌లో ఇండిగో సంస్థ నడుపుతున్న సుమారు డజను విమానాల్లో ఈ సమస్య ఉన్నట్టు తెలుస్తోంది.

# ఉగ్రవాదంపై భారత్ ఉక్కుపాదం

ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం విషయంలో భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని తెలిపారు. ఉగ్రవాదానికి బలమైన, నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందనే విషయాన్ని భారత్ స్పష్టం చేసిందని తెలిపారు. 2016 పాకిస్థాన్‌లో ఉగ్రశిబిరాలపై భారత సైన్యం జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ అందుకు నిదర్శనమని అని అన్నారు. గాంధీ జయంతి వేళ స్వచ్ఛతకు సంబంధించి ఆయన ఇచ్చిన నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని మోదీ, ప్రజలను కోరారు. 138వ 'మన్ కీ బాత్'లో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ మేరకు మాట్లాడారు. భారత సైనికులు నియంత్రణ రేఖ దాటి ఉగ్రవాద స్థావరాలపై చర్యలు చేపట్టడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైందని మోదీ అన్నారు. దేశం చాలా కాలంగా ఉగ్రదాడుల వల్ల ఎదుర్కొన్న బాధకు ఈ చర్య నిర్ణయాత్మక ప్రతిస్పందనగా నిలిచిందని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం 2016లో చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్ ప్రపంచం ముందు భారత్ ఉగ్రవాద వ్యతిరేక విధానానికి ఒక కొత్త ఉదాహరణగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. 2016 సెప్టెంబర్ 18న జమ్మూకశ్మీర్‌లోని ఉరీలో ఆర్మీ శిబిరంపై ఉగ్రదాడి జరిగింది. ఈ దాడికి ప్రతిస్పందనగా సెప్టెంబర్ 28-29 రాత్రి నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్‌లపై భారత సైన్యం సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది.

**జనగణనపై ప్రజలకు పిలుపు**

'మన్ కీ బాత్'లో దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన ప్రక్రియను కూడా ప్రధాని ప్రస్తావించారు. జనగణనను జాతీయ బాధ్యతగా అభివర్ణించారు. ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని కోరారు. జనగణన సమయంలో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ విధానాన్ని కూడా ప్రజలు



వినియోగించుకోవాలని సూచించారు. దేశ జనాభా, సామాజిక-ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమాచార సేకరణలో పౌరుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.

**డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత**

దేశంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు యువత ముందుకు రావడాన్ని ప్రధాని ప్రశంసించారు. 'నషా ముక్త్ యువ అభియాన్' ద్వారా యువత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తోందన్నారు. యువత తమంతట తామే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయడంతో పాటు, ఇతరులను కూడా ఆ దిశగా ప్రోత్సహిస్తున్నారని మోదీ చెప్పారు. 'నషా ముక్త్ యువా ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో దేశవ్యాప్తంగా యువత భాగస్వామ్యం పెరుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది.

**మోఢేరా గ్రామం ప్రస్తావన**

గుజరాత్‌లోని చారిత్రాత్మక మోఢేరా సూర్య దేవాలయం వెయ్యేళ్ల ప్రస్థానాన్ని ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. విదేశీ దండయాత్రల సమయంలో ఈ ఆలయం ఎదుర్కొన్న విధ్వంసాన్ని, ఆ తర్వాత జరిగిన పునర్నిర్మాణాన్ని గుర్తుచేసుకున్నారు. అదే సమయంలో, ఈ గ్రామం దేశంలోనే మొట్టమొదటి 24ఇ7 సోలార్ విలేజ్?గా మారడాన్ని ఆయన అభినందించారు. అలాగే మోఢేరాలో పర్యాటకుల కోసం అనేక వసతులను పెంచినట్లు ప్రధాని తెలిపారు. ఏటా జనవరిలో మకర సంక్రాంతి తర్వాత ఇక్కడ జరిగే 'మోఢేరా నృత్య ఉత్సవం'లో భారతీయ శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. భారతీయులందరూ జీవితంలో ఒక్కసారైనా మోఢేరాను సందర్శించాలని ఆయన కోరారు. మధ్యప్రదేశ్‌లో ఓ యువకుడు నది పరిశుభ్రత చేపడితే సమాజం మొత్తం అండగా నిలిచిందని ప్రధాని మోదీ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పురాతన బావులు, కోనేరులకు పునర్ వైభవం తీసుకొచ్చే దిశగా పరిశుభ్రత కార్యక్రమాలు జరుగుతున్నాయని వెల్లడించారు. దిల్లీలో యువత పొడి, తడి చెత్తను వేర్వేరుగా సేకరించే కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. జనగణన కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని ప్రతి పౌరుడు అందులో పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు.

**అశోక్ సింఘాల్‌కు నివాళి**

విశ్వ హిందూ పరిషత్ మాజీ నేత అశోక్ సింఘాల్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఆయనను స్మరించుకున్నారు. సమాజంలో ఉంటూనే సన్యాసిలా జీవితం గడిపారని పేర్కొన్నారు. రామజన్మభూమి ఉద్యమానికి సింఘాల్ అందించిన దిశ, అందులో ఆయన నింపిన శక్తిని మోదీ ప్రస్తావించారు. అయోధ్యలో నిర్మితమైన రామ మందిరాన్ని ఆయన కృషికి సంబంధించిన ఫలితంగా అభివర్ణించారు.

# అల్లకల్లోలంగా సముద్రం.. అప్పుడే స్విమ్మింగ్ చేయడం నాకిష్టం

"సముద్రం అల్లకల్లోలంగా ఉన్నప్పుడు అందులో ఈదడం నాకు చాలా ఇష్టం. ఎందుకంటే అల్లకల్లోలం కూడా ఒక రకమైన ప్రశాంతతేనని అది మనకు నేర్పుతుంది" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అయితే, ఆయన ఆ వ్యాఖ్యలను ఏ ఉద్దేశంతో చేశారనేది స్పష్టంగా పేర్కొనలేదు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు సంబంధించిన సమస్యలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి, పదేపదే ప్రశ్నలు లేవనెత్తారన్న అంశంపై రాజకీయ దుమారం మధ్య ఈ పోస్ట్ వెలువడింది.

**సీఈసీ తన పదవికి రాజీనామా చేయాలి!**

మరోవైపు, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కేరళ మాజీ ప్రధాన కార్యదర్శికి బీజేపీ టికెట్ ఆఫర్ చేశారన్న వార్తలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన సీఈసీ అధికార పార్టీకి అనుకూలంగా పనిచేయటం దారుణమన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ప్రియాంక డిమాండ్ చేశారు. "ఇది పూర్తిగా చట్టవిరుద్ధం, పూర్తిగా అనైతికం. మన ఎన్నికల వ్యవస్థలో, ఎన్నికలను నిర్వహించే సంస్థల్లో అత్యున్నత స్థాయిలో ఉన్న ఈ వ్యక్తులకు పార్టీల పట్ల పక్షపాతం ఉందని ఇది స్పష్టంగా చూపిస్తోంది. వారికి పార్టీ పక్షపాతం ఉండటమే కాకుండా, ఆయా పార్టీల కోసం వారు క్రియాశీలకంగా ప్రచారం కూడా చేస్తున్నారు. అలాంటప్పుడు వారు నిష్పక్షపాతంగా ఎన్నికలను ఎలా నిర్వహించగలరు? ఈ పెద్దమనిషి చేసిన పూర్తిగా చట్టవిరుద్ధమైన, రాజ్యాంగ విరుద్ధమైన పనుల పరంపరలో ఇది ఒకటి మాత్రమే. కాబట్టి వెంటనే ఆయన తన పదవికి రాజీనామా చేయాలి. దేశవ్యాప్తంగా నిరసనలు



జరుగుతున్నాయి. దిల్లీతో పాటు ప్రతి జిల్లాలో మేం ఆయనకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపాం."

**సీఈసీ ఏకపక్షంగా వ్యవహరించారు!**

మరోవైపు, ఎస్ఐఆర్ విషయంలో జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించిన రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్, ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గత పది నెలలుగా ఇతర ఎన్నికల కమిషనర్ల ప్రమేయం లేకుండా, సీఈసీ ఏకపక్షంగా వ్యవహరించారని మండిపడ్డారు. స్థానిక అధికారులను పక్కనపెట్టి దిల్లీలోని జు.జ.× చీజు ద్వారానే ఓటర్ల చేర్పులు, తొలగింపులు చేపట్టారని, ప్రభుత్వ నోటిఫికేషన్ లేకుండానే ఫారమ్-6లో మార్పులు చేశారని ఆయన విమర్శించారు. కొత్త చట్టం ప్రకారం సీఈసీకి నేర విచారణ నుంచి మినహాయింపు ఉన్నందున, చట్టబద్ధమైన రక్షణ లేని జుజ× చీజు నిర్వాహకురాలు సీమా ఖన్నాపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. చట్టవిరుద్ధంగా సాగిన ఈ నిర్ణయాల నేపథ్యంలో గత జూన్ నుంచి ఏప్రిల్ వరకు జరిగిన ఎన్నికలను రద్దు చేసే అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించాలని సిబల్ విజ్ఞప్తి చేశారు.

**సీజేపీకి మద్దతు తెలిపిన సోనమ్ వాంగ్‌చుక్**

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా అక్టోబర్ 2న 'కాక్రోచ్ జనతా పార్టీ' తలపెట్టనున్న ఆందోళనకు ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ మద్దతు ప్రకటించారు. దేశంలో జవాబుదారీతనాన్ని, ఎన్నికల ప్రక్రియను మెరుగుపరిచేందుకు జరిగే ప్రయత్నాలకు తన మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే ఈ ఉద్యమంలో తాను భౌతికంగా పాల్గొనకపోవచ్చన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ అనేది అత్యంత కీలకమని వాంగ్‌చూక్ పేర్కొన్నారు. ఆ ప్రక్రియే దెబ్బతింటే, ఇక ప్రజాస్వామ్యానికి విలువేముంటుందని ప్రశ్నించారు. ప్రభుత్వాలు తామిచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చాలన్నారు. లద్దాఖ్‌కు 6వ షెడ్యూల్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని వాంగ్‌చూక్ డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్‌కు సంబంధించి సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని, ఇద్దరు కమిషనర్ల అభ్యంతరాలను ఆయన పట్టించుకోలేదన్న మీడియా కథనాలతో దుమారం రేగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘంలో జవాబుదారీతనం కోరుతూ అక్టోబర్ 2న సీజేపీ ముంబయిలో ఆందోళన చేపట్టనున్నట్లు ప్రకటించింది.

# లాటరీ గెలవలేదని షాప్ ఓనర్‌పై దాడి

లాటరీ టికెట్ కొన్నారు. అదృష్టం కలిసి రాలేదు. ప్రైజ్ రాలేదని కోపంతో షాప్ ఓనర్‌పైనే దాడి చేశారు. కేరళలో జరిగిన ఆ ఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ఇదే కేరళలో తాజాగా ఏకంగా రూ.30 కోట్ల థిరువోణం బంపర్ లాటరీ విజేత ఎవరో కూడా ఇంకా బయటకు రాలేదు. ఇంత పెద్ద మొత్తం గెలిస్తే ఏం చేయాలి టికెట్‌ను ఎలా భద్రపరచాలి డబ్బు పొందేందుకు ఎలాంటి పత్రాలు కావాలి తెలుసుకుందాం. కేరళలోని వయనాడ్ నంబియార్‌కున్నులో ఆదివారం ఈ ఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం, తమిళనాడుకు చెందిన శివకుమార్ తరచూ వయనాడ్‌కు వచ్చి లాటరీ టికెట్లు కొనుగోలు చేసేవాడు. అయితే తాను కొన్న టికెట్లలో ఒక్కదానికీ ప్రైజ్ రాలేదని అసంతృప్తిగా ఉన్నాడు. ఆదివారం ఉదయం మద్యం మత్తులో లాటరీ షాప్‌కు వచ్చిన శివకుమార్, టికెట్ల విషయంలో విక్రేత వినిత రాజేశ్‌తో గొడవకు దిగినట్లు పోలీసులు తెలిపారు. ఆ తర్వాత కోపంలో ఆమె మెడపై కత్తితో దాడి చేయడంతో పాటు తలకు కూడా గాయాలు చేసినట్లు చెప్పారు. స్థానికులు వెంటనే జోక్యం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన వినితను సుల్తాన్ బతేరి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. పోలీసులు శివకుమార్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**రూ.30 కోట్ల విజేత ఎక్కడ?**

ఇదిలా ఉంటే కేరళ లాటరీ చరిత్రలోనే అత్యధికంగా ప్రకటించిన రూ.30 కోట్ల థిరువోణం బంపర్ ప్రైజ్ విజేత మాత్రం ఇంకా బయటకు రాలేదు. ఈ ఏడాది థిరువోణం బంపర్ లాటరీ టికెట్ నంబర్ ఖా 360615. ఆ టికెట్ కన్నూర్ జిల్లా చక్కరకల్‌లోని ముత్తు లాటరీ ఏజెన్సీ ద్వారా విక్రయమైంది. ఏజెన్సీ సబ్‌ఏజెంట్ అనీష్ ఎం.వి. ఈ టికెట్‌ను విక్రయించినట్లు అధికారులు గుర్తించారు. ఇదే ఏజెన్సీ గత క్రిస్మస్-న్యూ ఇయర్ బంపర్ విజేత టికెట్‌ను కూడా విక్రయించింది. టికెట్ విక్రయించిన ఏజెన్సీకి 12 శాతం కమిషన్‌గా సుమారు రూ.3.60 కోట్లు వచ్చే అవకాశం ఉంది. అయితే అసలు రూ.30 కోట్ల విజేత మాత్రం ఇప్పటివరకు లాటరీ అధికారులను సంప్రదించలేదు. విజేత ఒరిజినల్ టికెట్‌తో 30 రోజుల్లోగా క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది. లాటరీ గెలిచిన వెంటనే ఉత్సాహంలో టికెట్‌ను ఎక్కడపడితే అక్కడ పెట్టడం మాత్రం చేయకూడదు. ముందుగా టికెట్‌ను భద్రంగా ఉంచుకోవాలి. టికెట్ వెనుక భాగంలో పేరు, చిరునామా, సంతకం రాయాలని లాటరీ శాఖ సూచనలు చెబుతున్నాయి. ఆ తర్వాత టికెట్ ముందు, వెనుక భాగాలను స్పష్టంగా కనిపించేలా ఫొటోకాపీలు తీసుకోవడం మంచిది. ఒరిజినల్ టికెట్ చినిగిపోకుండా, తడవకుండా జాగ్రత్తగా ఉంచాలి. ప్రైజ్ గెలిచిన టికెట్‌ను గుర్తింపు పత్రాలతో కలిసి ప్రభుత్వ లాటరీ కార్యాలయం లేదా నిబంధనలకు అనుగుణంగా బ్యాంకులో సమర్పించవచ్చు. ప్రభుత్వ గెజిట్‌లో వచ్చిన ఫలితాలను పరిశీలించి, నిర్ణీత సమయంలోపు టికెట్‌ను సమర్పించాలి.

## భారత రైల్వేలో కొత్త శకం




భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలిసారిగా ద్రవీకృత సహజ వాయువు (ూచీ+) ఇంధనంతో నడిచే రైలును కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆదివారం సబర్మతిలో జెండా ఊపి ప్రారంభించారు. రైల్వే కార్యకలాపాల్లో డీజిల్‌కు ప్రత్యామ్నాయంగా ఎల్ఎన్‌జీ వాడకానికి ఈ కార్యక్రమం శ్రీకారం చుట్టింది. సాంప్రదాయ డీజిల్ ఇంధనంపై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఇందుకోసం డ్రైవింగ్ పవర్ కార్స్ (ఖూజ) ఇంజిన్లను డీజిల్-ప్లస్-ఎల్ఎన్‌జీ డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్‌గా అభివృద్ధి చేశారు. సబర్మతి ఇంటిగ్రేటెడ్ కోచింగ్ డిపోలో 1,400 హార్స్‌పవర్ సామర్థ్యం గల రెండు డీపీసీలను ఈ కొత్త విధానానికి మార్చారు. ఈ టెక్నాలజీ పనితీరును నిర్ధారించుకునేందుకు, మార్పిడి చేసిన రెండు డీపీసీలపై 2,000 కిలోమీటర్లకు పైగా ఫీల్డ్ ట్రయల్స్ విజయవంతంగా పూర్తి చేశారు. రైల్వే శాఖ విడుదల చేసిన ట్రయల్ డేటా ప్రకారం, ఈ డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్ ద్వారా డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించవచ్చు. దీనివల్ల ఇంధన ఖర్చు గణనీయంగా ఆదా అవ్వడంతో పాటు కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ల వంటి కాలుష్య కారకాల ఉద్గారాలు కూడా తగ్గుతాయి. ఒక డీపీసీపై ఏటా రూ.11.9 లక్షలు, ఎనిమిది కోచ్‌ల రైలుపై సుమారు రూ.23.9 లక్షల వరకు ఆదా అవుతుందని రైల్వే శాఖ అంచనా వేసింది. ప్రతి డీపీసీలో 2,200 లీటర్ల సామర్థ్యంతో కూడిన ఎల్ఎన్‌జీ ట్యాంకును అమర్చారు. ఇందులో 850-900 కిలోల వరకు ఎల్ఎన్‌జీని నింపవచ్చు. ఒక్కసారి ట్యాంకును పూర్తిగా నింపితే రైలు సుమారు 1,600 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా రూ.1,542 కోట్లకు పైగా విలువైన పలు రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇందులో భాగంగా సబర్మతిలో రూ.700 కోట్లతో నిర్మించిన ఔూ+-12 లోకోమోటివ్ నిర్వహణ షెడ్‌ను ప్రారంభించి, ఒక ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌ను జెండా ఊపి పంపించారు. వీటితో పాటు అహ్మదాబాద్-పాలన్‌పూర్, అహ్మదాబాద్-సమఖియాలీ సెక్షన్లలో దేశీయ పరిజ్ఞానంతో తయారైన 'కవచ్' రైలు రక్షణ వ్యవస్థను, రెండు రైల్వే సెక్షన్లలో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను, సబర్మతి-సర్ఖేజ్ సెక్షన్ డబ్లింగ్ పనులను కూడా ప్రారంభించారు. రైలు పనితీరుకు ఎలాంటి ఆటంకం లేకుండా ఖర్చులను, కాలుష్యాన్ని తగ్గించేందుకు రైల్వే శాఖ చేస్తున్న ప్రయోగాలకు ఈ ఎల్ఎన్‌జీ రైలు నిదర్శనంగా నిలుస్తోంది.

## ఆర్టీఐ పరిధి నుంచి 'లా అండ్ ఆర్డర్' శాఖకు మినహాయింపు

తమిళనాడులో ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన పబ్లిక్ (శాంతిభద్రతలు) విభాగాన్ని సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం-2005 పరిధి నుంచి మినహాయించింది. ఈ శాఖను "ఇంటెలిజెన్స్ మరియు సెక్యూరిటీ ఆర్గనైజేషన్" (గూఢచార, భద్రతా సంస్థ)గా వర్గీకరిస్తూ అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రంలో పారదర్శకత, జవాబుదారీతనంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే, తమిళనాడు ప్రభుత్వం 2026 సెప్టెంబర్ 21న మానవ వనరుల నిర్వహణ శాఖ ద్వారా +.ూ. వీం.చీశీ.57 పేరిట ఒక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 24(4) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి ఈ మినహాయింపు ఇచ్చినట్లు అందులో పేర్కొంది. ఈ సెక్షన్ ప్రకారం, రాష్ట్రాలు తమ పరిధిలోని గూఢచార, భద్రతా సంస్థలను ఆర్టీఐ చట్టం నుంచి మినహాయించే వెసులుబాటు ఉంది. ఇప్పుడు ఇదే నిబంధనను ఉపయోగించి, శాంతిభద్రతలను పర్యవేక్షించే ప్రధాన విభాగాన్ని ఈ జాబితాలో చేర్చారు. ఈ నిర్ణయం వల్ల... ఇకపై రాష్ట్రంలో జరిగే మత ఘర్షణలు, రాజకీయ ఆందోళనలు, పోలీసుల కాల్పులు, కస్టడీ మరణాలు, నిరసనలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని ఆర్టీఐ ద్వారా పొందే అవకాశం ప్రజలకు ఉండదు. శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయాన్నీ ప్రశ్నించడం లేదా సమాచారం కోరడం సాధ్యపడదు. సాధారణంగా శాంతిభద్రతల విభాగం ప్రభుత్వ పరిపాలనలో అంతర్భాగం. దానిని ఒక గూఢచార సంస్థగా వర్గీకరించి ఆర్టీఐ నుంచి మినహాయించడం అనూహ్యమైన పరిణామం. ఈ చర్యతో పౌరులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు కీలకమైన సమాచారాన్ని తెలుసుకునే హక్కును కోల్పోతారు. ఇది ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకతను దెబ్బతీస్తుందని, అధికార దుర్వినియోగానికి ఆస్కారం కల్పిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా ఈ నిర్ణయం తమిళనాడులో తీవ్ర చర్చకు దారితీసింది.

## 'మేక్ ఇన్ ఇండియా'తో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి సాధించాలి



చిన్న స్క్రూల నుంచి చిప్స్, పూర్తిస్థాయి ఆయుధ వ్యవస్థల వరకు అన్నీ దేశంలోనే తయారు చేయడం ద్వారా భారత్ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని సాధిస్తుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. దేశం ప్రస్తుతం అదే దిశగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఈరోజు జరిగిన 'ఎన్డీటీవీ' డిఫెన్స్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ, 'మేక్ ఇన్ ఇండియా' విధానం వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించారు. "మన సిద్ధాంతం చాలా సులభం. ఇక్కడ తయారు చేయగలిగిన వస్తువును బయట నుంచి ఎందుకు కొనుగోలు చేయాలి? దీన్నే మనం స్వావలంబన అంటాం. చిప్స్ నుంచి నౌకల వరకు, స్క్రూల నుంచి సంపూర్ణ ఆయుధ వ్యవస్థల వరకు దేశీయంగా తయారుచేయడం ద్వారానే వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి సాధ్యమవుతుంది" అని రాజ్‌నాథ్ సింగ్ నొక్కిచెప్పారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ సన్నద్ధతపై మాట్లాడుతూ, రక్షణ రంగంలో ఇప్పటికే కీలకమైన, నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టామని తెలిపారు. "మేము కేవలం ప్రస్తుత అవసరాలను తీర్చడానికే పరిమితం కాలేదు. స్వావలంబన, భవిష్యత్ లక్ష్యాలతో ముందుకు వెళుతున్నాం. రక్షణ రంగం వేగం పుంజుకుంది" అని ఆయన వివరించారు. టెలికాం రంగంలో 2జీ నుంచి 5జీకి మారిన వృద్ధిని ఉదాహరణగా చూపుతూ, యుద్ధ తంత్రాలు కూడా ఇప్పుడు 5వ తరంలోకి ప్రవేశించాయని అన్నారు. "ప్రస్తుతం 5వ తరం యుద్ధాలపై చర్చ జరుగుతోంది. మారుతున్న ఈ వాతావరణంలో ప్రధానమంత్రి నాయకత్వంలో మన రక్షణ సన్నద్ధత కూడా అభివృద్ధి చెందుతోంది. స్వదేశీ క్వాంటం టెక్నాలజీని ప్రోత్సహిస్తున్నాం. కాంటాక్ట్, నాన్-కాంటాక్ట్, కైనెటిక్, నాన్-కైనెటిక్ యుద్ధాల్లో మన సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటున్నాం" అని తెలిపారు. భవిష్యత్తులో యుద్ధాలు 'మల్టీ-డొమైన్ ఎన్విరాన్‌మెంట్'లో జరుగుతాయని, పూర్తిగా టెక్నాలజీ ఆధారితంగా ఉంటాయని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. "ఆధునిక సైనికుడు కేవలం సైనికుడు మాత్రమే కాదు. వారు మల్టీ-డొమైన్‌లో పనిచేస్తారు. భవిష్యత్తులో యుద్ధ క్షేత్రం టెక్నాలజీతో నడుస్తుంది. టెక్నాలజీలో ఏ దేశం ముందుంటుందో, యుద్ధంలోనూ అదే దేశం ముందుంటుంది. మన రక్షణ వ్యూహం భవిష్యత్ సవాళ్లకు సిద్ధంగా ఉంది" అని ఆయన భరోసా ఇచ్చారు.

# బరాజ్‌ల పునరుద్ధరణ ఖర్చు సర్కారుదే!

-మొదటిపేజీ తరువాయి
గతంలో సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. పునరుద్ధరణ బాధ్యతలు స్వీకరించి వ్యయాన్ని పూర్తిగా భరించాలంటూ ప్రాజెక్టు ఇంజనీర్లు పదుల సంఖ్యలో నిర్మాణ సంస్థలకు ఉత్తరాలు రాయగా, పునరుద్ధరణ చర్యలకు సహకరిస్తామంటూనే వ్యయం విషయంలో తమ బాధ్యత ఉండబోదని స్పష్టం చేశాయి. వచ్చే అక్టోబర్ 21తో మేడిగడ్డ బరాజ్ కుంగిపోయి మూడేళ్లు పూర్తికానుంది. బరాజ్‌ల పునరుద్ధరణలో భాగంగా వాటిలో లోపాలను గుర్తించడానికి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ సిఫారసు చేసిన వివిధ రకాల పరీక్షలను బరాజ్‌ల నిర్మాణ సంస్థల పర్యవేక్షణలోనే జరిగినా, వాటికైన వ్యయాన్ని ప్రభుత్వమే భరించింది. బరాజ్‌ల పునరుద్ధరణ పనుల వ్యయాన్ని తొలుత తామే భరించి ఆ తర్వాత నిర్మాణ సంస్థల నుంచి రికవరీ చేసేందుకు ప్రయత్నించాలని ప్రభుత్వం భావిస్తోంది. వ్యయాన్ని భరించేందుకు నిర్మాణ సంస్థలు అంగీకరించకపోవడంతో ప్రభుత్వమే భరించక తప్పనిపరిస్థితి ఏర్పడింది. బరాజ్‌ల పునరుద్ధరణ పనులకు సంబంధించిన డిజైన్లకు తుది రూపం ఇచ్చి అక్టోబర్ 5లోగా అందజేస్తామని డిజైన్ కన్సల్టెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రభుత్వానికి హామీ ఇచ్చింది. ఆ తర్వాత డిజైన్లకు కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలోని సాంకేతిక పర్యవేక్షణ కమిటీ నుంచి ఆమోదం తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత పునరుద్ధరణ పనులకు అంచనాలు రూపొందించి పరిపాలనపర అనుమతులు జారీ చేయనున్నారు.



**ఎన్ఓఎఫ్ డ్యామ్‌గా మేడిగడ్డ ఏడో బ్లాక్!**
మేడిగడ్డ బరాజ్ ఏడో నంబర్ బ్లాక్ కుంగిపోయిన నేపథ్యంలో దాన్ని పూర్తిగా తొలగించి కొత్త బ్లాక్ నిర్మించాలా? లేక ఆ బ్లాక్‌ను నాన్ ఓవర్ ఫ్లో(ఎన్ఓఎఫ్) డ్యామ్‌గా మార్చాలా? అనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఎన్ఓఎఫ్ డ్యామ్‌గా మార్చాలని నిర్ణయిస్తే ఏడో బ్లాక్ గేట్లను తొలగించి పూర్తిగా కాంక్రీట్ గోడగా పటిష్టం చేస్తారు. దీంతో ఆ మేరకు బరాజ్ నుంచి నీళ్లను కిందికి విడుదల చేసే సామర్థ్యం తగ్గిపోనుంది. ప్రత్యామ్నాయంగా బరాజ్‌లకి ఎగువన రెండు వైపులా వరద మళ్లింపు కాల్వలను నిర్మిస్తారు. ఏడో బ్లాక్ పూర్తిగా తొలగించి కొత్త బ్లాక్ నిర్మించడానికి ఏళ్లు పట్టే అవకాశం ఉంది. దానిని తొలగించే సమయంలో ఇరువైపులా ఉన్న బ్లాకులకు నష్టం జరిగే ప్రమాదం ఉందని ఇప్పటికే ఎన్డీఎస్ఏ నిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఏడో బ్లాక్‌ను ఎన్ఓఎఫ్ డ్యామ్‌గా మార్చేందుకే ప్రభుత్వం మొగ్గుచూపే అవకాశం ఉంది.

**బరాజ్‌లకు దిగువన డయాఫ్రమ్‌వాల్**
మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకి రక్షణగా సికెంట్ పైల్స్ టెక్నాలజీతో నిర్మించిన పునాదులు నూటికి నూరు శాతం పనికి రావని పరీక్షల్లో తేలిందని నీటిపారుదల శాఖ వర్గాలు తెలిపాయి. సికెంట్ పైల్స్ విఫలం కావడంతోనే గతంలో బరాజ్‌ల పునాదుల కింద బుంగలు ఏర్పడి భారీగా నీళ్లు లీకయ్యాయి. బరాజ్‌లకి ప్రత్యామ్నాయ రక్షణగా దిగువన కొంత దూరంలో డయాఫ్రమ్ వాల్ నిర్మించాలని డిజైన్ కన్సల్టెన్సీ సిఫారసు చేసింది. సికెంట్ పైల్స్ విఫలమైనందున డయాఫ్రమ్‌వాల్ పునాదుల (కటాఫ్‌వాల్స్)ను షీట్‌పైల్స్ టెక్నాలజీతో నిర్మించనున్నారు. మూడు బరాజ్‌ల పునాదుల కింద భారీ సంఖ్యలో బుంగలున్నట్టు గుర్తించగా, వాటిని గ్రౌంటింగ్‌తో పూడ్చివేయాలని నిర్ణయించారు.

**పునరుద్ధరణకు రూ.1,500 కోట్లు?**
మేడిగడ్డ బరాజ్ తుది అంచనా వ్యయాన్ని పరిగణనలోకి తీసుకున్నా ఏడో బాల్క్ పునర్నిర్మాణానికి రూ.500కోట్ల వ్యయం కానుందని అంచనా. మూడు బరాజ్‌లకు దిగువన మూడు డయాఫ్రమ్ వాల్స్ నిర్మించాల్సి ఉండగా, ఒక్కో డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి సుమారు. 300 కోట్లు కానుందని భావిస్తున్నారు. బుంగలను పూడ్చివేయడానికి గ్రౌటింగ్, ఇతర మరమ్మతులు కలిపి బరాజ్‌ల పునరుద్ధరణకు ప్రాథమికంగా రూ.1500 కోట్ల వ్యయం కానుందని అంచనా వేశారు. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలోని బుంగలను గ్రౌటింగ్‌తో పూడ్చివేసి వాటిలో నీళ్లను నిల్వ చేసే అవకాశాన్ని పరిశీలించాలని పభుత్వం భావిస్తోంది. వచ్చే వానాకాలంలోనూ కరువు పరిస్థితులు కొనసాగితే అన్నారం నుంచి సుందిళ్లకు, సుందిళ్ల నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీళ్లను ఎత్తిపోసేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని నిర్ణయించింది. మేడిగడ్డ బరాజ్‌లో తీవ్ర సమస్యలుండటంతో పునరుద్ధరణకు అధిక సమయం పట్టే అవకాశం ఉంది.

# ఆశలు రేకెత్తించిన సెప్టెంబర్ వానలు..

-మొదటిపేజీ తరువాయి
కానీ సెప్టెంబర్‌లో కేవలం 8 శాతమే లోటు వర్షపాతం ఉంది. ఈ విధంగా వర్షపాతం తీరు మారడం, వర్షాల మధ్య విరామం పెరగడంతో ఖరీఫ్ పంటలపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే విషయంలో శాస్త్రవేత్తలు మల్లగుల్లాలు పడుతున్నారు. అయితే ఖరీఫ్‌లో పంటల దిగుబడి తగ్గే అవకాశం ఉందని, ఎల్‌నినో ప్రభావం కొనసాగితే రబీలో మరింత అధిక ప్రభావం పడుతుందని అంటున్నారు. సాధారణంగా జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలాన్ని నైరుతి రుతుపవనాల సీజన్‌గా పరిగణిస్తారు. ఈ సీజన్‌లో కురిసే వర్షాలే రాష్ట్రంలో సాగు పరిస్థితులు, తాగునీటి అవసరాలను నిర్ధారిస్తాయి. కానీ ఈ సీజన్‌లో మొత్తంగా అతి తక్కువ వర్షాలే కురిశాయి. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సగటున 74.06 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతంనమోదు కావాలి. కానీ ఇప్పటివరకు కేవలం 61.53 సెంటీమీటర్ల వర్షపాతమే నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే 12.53 సెంటీమీటర్ల తక్కువ వర్షపాతం నమోదైంది. సీజన్‌లో కురిసే వర్షపాతంలో 17 శాతం తక్కువ వానలు కురిశాయి. పదేళ్ల క్రితం గణాంకాలను పరిశీలిస్తే.. 2017 నైరుతి సీజన్‌లో 65.13 సెంటీమీటర్ల వర్షపాతంనమోదై 12 శాతం లోటు నమోదు కాగా.. ఈ ఏడాది వర్షపాతం మరో 5 శాతం తగ్గడం గమనార్హం.



**16 జిల్లాలోనే లోటు: ప్రణాళిక శాఖ**
రాష్ట్ర సగటు సాధారణ వర్షపాతం లోటులో ఉన్నప్పటికీ..ఐదు జిల్లాల్లో మాత్రం సాధారణ వర్షాలు నమోదు అయ్యాయి. వాతావరణ శాఖ ప్రకారం..మంచిర్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో సాధారణ స్థాయిలో వర్షాలు కురిశాయి. మిగిలిన అన్ని జిల్లాల్లో లోటు వర్షపాతమే నమోదైంది. అయితే రాష్ట్ర ప్రణాళిక శాఖ 20 శాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాలను సాధారణ కేటగిరీలో చేర్చింది. ఈ లెక్కన రాష్ట్రంలో 16 జిల్లాల్లో మాత్రమే లోటు వర్షపాతం ఉన్నట్టు.. మిగిలిన 17 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైనట్లు ప్రకటించింది. మండలాల వారీగా వర్షపాతం వివరాలు పరిశీలిస్తే ఒక మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు కాగా.. 41 మండలాల్లో అధికం, 270 మండలాల్లో సాధారణం, 308 మండలాల్లో లోటు, ఒక మండలంలో తీవ్ర లోటు నమోదైనట్లు వివరించింది.

**వారాల తరబడి డ్రై స్పెల్స్**
చాలా జిల్లాల్లో డ్రైస్పెల్స్ (వర్షాల మధ్య అంతరాలు) వరుసగా వారాల తరబడి ఉన్నాయి. సాధారణంగా వర్షాలకు అనుకూలంగా ఉన్న సీజన్‌లో రెండు నుంచి నాలుగు రోజులు మాత్రమే డ్రైస్పెల్స్ నమోదయ్యేవి. ఈసారి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. వారం నుంచి పదిహేను రోజులు చినుకు కూడా కురవని రోజులు ఈ సీజన్‌లో నమోదయ్యాయి. జూన్ 1 నుంచి 10వ తేదీ వరకు మెజార్టీ జిల్లాల్లో వర్షాలే కురవలేదు. జూన్ 11 నుంచి 24వ తేదీ మధ్య కేవలం ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లో మాత్రమే వర్షాలు కురిశాయి. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలే నమోదయ్యాయి. జూలై 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రాష్ట్రంలో చినుకు పడలేదు. 13 ఆగస్టు నుంచి 18 ఆగస్టు మధ్య కూడా చినుకు జాడ లేదు. అలాగే 26 ఆగస్టు నుంచి 9 సెప్టెంబర్ మధ్య కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వాన జాడే లేదు. ఇంత భారీ అంతరాలతో వానలు కురవడం వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం కలిగించింది.

**సెప్టెంబర్ వర్షాలతో పంటలకు ఊరట**
సెప్టెంబర్ చివరి వారంలో కురుస్తున్న వర్షాలు పంటలకు కొంత ఊరటనిస్తున్నాయి. అయితే ఆలస్యంగా కురుస్తున్న ఈ వర్షాలు అన్ని ప్రాంతాల్లోనూ ఒకే స్థాయిలో లేవు. ఉత్తర తెలంగాణలో వర్షాలతో చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోకి నీటి ప్రవాహాలు పెరుగుతుండగా, దక్షిణ తెలంగాణలో ఖరీఫ్ విషయంలోనే కాకుండా రబీ సాగుకు అవసరమైన నీటి లభ్యతపై కూడా ఆందోళన కొనసాగుతోంది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గత ఆగస్టు చివరి నాటికి వ్యవసాయశాఖ అధికారులు వరి ఉత్పత్తి కనీసం 20 శాతం మేర తగ్గే అవకాశం ఉందని అంచనా వేయగా.. సెప్టెంబర్‌లో కురిసిన వర్షాలతో ఈ లెక్కల్లో కొంత మార్పు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

**ఉత్తర తెలంగాణలో వరికి ఊపిరి**
రాష్ట్రంలో ప్రస్తుతం వరి సాగు చివరి దశలో ఉంది. ఈ సమయంలో వరి పొలాల్లో తగినంత నీరు అవసరం. ఈ పరిస్థితుల్లో ఉత్తర తెలంగాణలో కురుస్తున్న వర్షాలు ఆయా జిల్లాల్లో వరికి ఉపయోగకరంగా మారుతున్నాయి. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల కింద ఉన్న పొలాలకు ఈ వర్షాల వల్ల సకాలంలో నీరు చేరనుంది. సాగునీటి సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నా.. నీటి లభ్యతే తుది ఫలితాలను నిర్ణయించనుంది. కానీ వర్షాధార ప్రాంతాల్లో వర్షాల విరామం పెరిగితే దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 55 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. పత్తి 48.24 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 5.93 లక్షల ఎకరాలు..ఇలా ఇతర అన్ని పంటలు కలిపి ముందుగా అనుకున్న అంచనాలను మించి 125 లక్షల ఎకరాలకు పైగా సాగవడం గమనార్హం.

**దక్షిణ తెలంగాణలో ఇబ్బందే..**
ఖరీఫ్ సీజన్ ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో ఇప్పుడు కురుస్తున్న వర్షాలు ఉత్తర తెలంగాణలో వరికి కొంత ఊతం ఇచ్చే అవకాశం ఉండగా.. దక్షిణ తెలంగాణలో పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, కందులు వంటి పంటలకు కొంత ఇబ్బంది ఎదురుకానుంది. పత్తి, మొక్కజొన్న పంటలకు నేలలో తేమ కీలక పాత్ర పోషిస్తుంది. వర్షాల మధ్య ఎక్కువ విరామం ఉంటే మొక్క ఎదుగుదల, పూత, కాయ, గింజ అభివృద్ధిపై ప్రభావం పడుతుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఇంకా కోతకు సమయం ఉన్న పంటలకు ప్రయోజనం కలిగించే అవకాశం ఉంది. అయితే అదే సమయంలో పంట కోత దశకు చేరువలో వరుసగా భారీ వర్షాలు పడితే పత్తి కాయలు దెబ్బతినడం, మొక్కజొన్నలో గింజ నాణ్యత తగ్గడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. అందుకే పంట ఏ దశలో ఉన్నప్పుడు ఎంత వర్షం పడిందన్నదే కీలకం.

**జిల్లాల వారీగా వర్షపాతం వివారలు..**
-- కుమురంభీం ఆసిఫాబాద్, జగిత్యాల, కరీంనగర్ జిల్లాలో 5 శాతం లోపు లోటు వర్షపాతం ఉంది.
-- జయశంకర్ భూపాలపల్లి, నిజామాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, ములుగు జిల్లాలో 15 శాతం లోటు కేటగిరీలో ఉన్నాయి.
-- మహబూబాబాద్, నిర్మల్, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో 20 శాతం లోటు నమోదైంది.
-- సూర్యాపేట, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాల్లో 25 శాతం లోటు వర్షపాతం ఉంది.
-- భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో 30 శాతం లోటు నమోదైంది.
-- ఆదిలాబాద్, వరంగల్, హనుమకొండ, నల్లగొండ, నారాయణపేట జిల్లాల్లో 35 శాతం లోటు ఉంది.
-- జోగులాంబ గద్వాల జిల్లాలో అత్యధికంగా 39% లోటు వర్షపాతం నమోదైంది.

## ఓట్ల చోరీతో బీజేపీ పట్టుబడింది




-మొదటిపేజీ తరువాయి
డేటా నిర్వహణ, పేర్ల తొలగింపు--చేర్పులకు సంబంధించి తలెత్తిన సందేహాలపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను, స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. అలాగే నేరేడుచర్లలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ దేశంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) పూర్తి పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్వయంగా ఎన్నికల సంఘంలోని మిగిలిన ఇద్దరు కమిషనర్లే సీఈసీ పక్షపాత వైఖరిని తప్పుబట్టారని చెప్పారు. ఇది తీవ్రమైన రాజ్యాంగ సంక్షోభమని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వారు నేడు ఆధారాలతో సహా పట్టుబడ్డారన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొన్నేళ్లుగా నిరుపేదల కోసం దేశాన్ని కాపాడేందుకు నిరంతరం కష్టపడుతున్నారని.. కాబట్టి ఆయన్ను దేశ ప్రధానిని చేయాలని ప్రజలు చూస్తున్నారని తెలిపారు.

**16.32 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశాం**
తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని.. ఈ స్మార్ట్ రేషన్‌కార్డులు పేదోడి ఆత్మగౌరవం అని మంత్రి ఉత్త మ్ చెప్పారు. గత ప్రభుత్వం రూ. 10,500 కోట్లు ఖర్చు చేసి ఇచ్చిన రేషన్ దొడ్డు బియ్యం ప్రజలు తినేందుకు పనికిరాకుండా ఉండేదని.. కోళ్ల ఫారాలకు, బీర్ల కంపెనీలకు, రైస్ మిల్లుల దందాలకుమాత్రమే ఉపయోగపడేదని విమర్శించారు.

## కొత్తగా 41 బార్లకు దరఖాస్తుల ఆహ్వానం




-మొదటిపేజీ తరువాయి
పరిధిలోని 14 బార్లకు సంబంధించిన దరఖాస్తులను అబ్కారీ భవన్ కమిషనర్ కార్యాలయంలో, ఆయా డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలల్లోనూ దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఎక్సైజ్ శాఖ కల్పించింది. మిగిలిన జిల్లాల్లోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో బార్లకు దరఖాస్తులను ఆయా ఉమ్మడి జిల్లాల డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలతోపాటు కమిషనర్ కార్యాలయంలోనూ, డీపీఈఓ కార్యాలయాల్లోనూ సమర్పించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ తెలిపారు. సైబరాబాద్ డిప్యూటీ కమిషన్ పరిధిలోని అలియాబాద్‌లో ఒకటి, మూడు చింతలపల్లి ఎల్లంపేట మున్సిపాలిటీలో రెండు చొప్పున 2బీ బార్లకు సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలోనూ, కుత్బుల్లాపూర్ డీపీఈఓ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తారు. రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ పరిధిలోని ఫ్యూచర్ సిటీలో చేవెళ్ల మున్సిపాలిటీలో ఒకటి, మొయినాబాద్ మున్సిపాలిటీలో రెండు 2బీ బార్లకు, వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ పరిగి మున్సిపాలిటీలో, సంగారెడ్డి జిల్లాలోని గడ్డి పోతారం, కోహిర్ మున్సిపాలిటీలో ఒకటి చొప్పున, గుమ్మడాల మున్సిపాలిటీలో రెండు 2బీ బార్లకు దరఖాస్తులను ఆహ్వానించినట్టు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేట, కల్లూరు, మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్, మహబూబ్ నగర్, దేవరకద్ర, నిజామాబాద్ జిల్లాలోని బోధన్, కామారెడ్డి జిల్లాలోని బిద్దకుంట, వరంగల్ జిల్లాలో నర్సంపేట్, జనగామ జిల్లాలో స్టేషన్ ఘన్‌పూర్, మహబూబాబాద్ జిల్లాలో కే సముద్రం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ములుగు మున్సిపాలిటీలో కొత్త 2బీ బార్లకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించారు. మరిన్ని వివరాల కోసం ?టజఎఛి .?ట్ప ?చఅజ్బఅ?చ.జౌరి.జీఅ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని ఎక్సైజ్ అధికారులు చెప్పారు.

## అన్నీ ఇచ్చినా 'ఆబ్సెంట్' జాబితాలోకి అడిగితే కొత్తగా అప్లై చేసుకోవాలంటూ ఉచిత సలహాలు

సర్‌లో భాగంగా బీఎల్‌వోకు ఎన్యూమరేషన్ పత్రాలను నింపి ఇచ్చినా సమస్యలు తలెత్తుతున్నాయి. చిరునామా దొరకలేదంటూ అనేకమంది పేర్లను ఏఎస్‌డీడీ జాబితాలో చేరుస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలంటూ బీఎల్?వోలు ఉచిత సలహాలిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఉప్పుగూడకు చెందిన ఓ కుటుంబంలో నలుగురు ఓటర్లు ఉన్నారు. వారు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా బీఎల్?వోకు ఎన్యూమరేషన్ పత్రాలను నింపి ఇచ్చారు. బీఎల్‌వోలు ఆ ఎన్యూమరేషన్ పత్రాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే వారి పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రచురించాలి.
ఆపై అనామలీస్, 2002-సర్ మ్యాపింగ్‌లో తేడాలుంటే వారికి నోటీసులు ఇవ్వాలి. లేదంటే ఆ ఎన్యూమరేషన్ పత్రాలు సరిగ్గా ఉన్నట్లు లెక్క. అయితే, చిరునామా దొరకలేదన్న కారణంతో ఈ నలుగురి పేర్లను ఏఎస్‌డీడీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్) జాబితాలో చేర్చారు. ఈ తరహాలోనే ఈ పోలింగ్ బూత్ పరిధిలో 598 మంది ఓటర్లకు ఇదే పరిస్థితి ఎదురైంది.

**సమస్య ఏమిటని ప్రశ్నిస్తే**
ఈ సమస్యలు ఎదుర్కొంటున్న వారిని మళ్లీ ఫారం-6 ద్వారా కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని బీఎల్‌వోలు సూచిస్తున్నారు. తెలంగాణలో 'సర్' తప్పిదాల పరంపరలో ఇదొకటి. ఎన్యూమరేషన్? పత్రాలను సమర్పించిన ఓటర్లనూ ఏఎస్?డీడీ జాబితాలో ఉంచి ముసాయిదా జాబితాలో ప్రచురించకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 2,64,87,213 ఎన్యూమరేషన్? పత్రాలకు డిజిటలైజేషన్? చేశారు. ఓటర్లు సమర్పించిన పత్రాల్లో అనుమానాలున్న 92.87 లక్షల మంది ఓటర్లకు నోటీసులు అందించారు. అన్?కలెక్టబల్? విభాగం కింద శాశ్వతంగా చిరునామా మారడం, చిరునామాలో లేకపోవడం, మృతి చెందడం, డూప్లికేట్? (ఏఎస్?డీడీ) కింద మరో 73.39 లక్షల మంది ఓటర్లను తొలగించారు.

**బీఎల్‌వోలు అప్‌లోడ్ చేయలేదని విమర్శలు**
ఏకపక్షంగా ఓటర్లను తొలగించారని, బీఎల్?వోలు అనేక ప్రాంతాల్లో ఎన్యూమరేషన్? పత్రాలను అందించలేదని రాజకీయ పార్టీలు ఆరోపించాయి. వివిధ ప్రాంతాల్లో ఓటర్లు పత్రాలను పూర్తి చేసి ఇచ్చారు.

# నకిలీ నోట్ల చెలామణి ముఠాపై గోషామహల్ పోలీసుల దాడి రూ.8వేల విలువైన 16 నకిలీ రూ.500 నోట్లు స్వాధీనం..






**ఒకరి అరెస్టు చిన్న వ్యాపారులు,దుకాణదారులు అప్రమత్తంగా ఉండాలి: ఇన్‌స్పెక్టర్ బి.శ్రావణ్ కుమార్**

**నాంపల్లి,సెప్టెంబర్27(సూర్యరేఖ):** నకిలీ కరెన్సీ నోట్లను చెలామణి చేస్తూ ప్రజలను మోసగిస్తున్న వ్యక్తిని గోషామహల్ పోలీసులు అరెస్టు చేశారు.ఈ మేరకు గోషామహల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం ఏ1గా విక్రమ్(21)బేగంబజార్‌లోని బాలాజీ డెకర్స్‌లో ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.అతని నివాసం బేగంబజార్‌లోని బెదర్వాడిగా,స్వస్థలం రాజస్థాన్‌లోని పాలి జిల్లా లొటోటి ప్రాంతంగా పోలీసులు తెలిపారు.కేసులో ఏ2గా అశోక్‌తో పాటు మరికొందరు పరారీలో ఉన్నారని పేర్కొన్నారు.విక్రమ్‌ను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.అతని వద్ద నుంచి రూ.500 ముఖ విలువ కలిగిన 16 నకిలీ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నామని,వాటి మొత్తం విలువ రూ.8వేలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు.కేసు వివరాల ప్రకారం ఈ నెల 25న రాత్రి సుమారు 9 గంటల సమయంలో బేగంబజార్ ఛత్రీ ప్రాంతంలో ఏఎస్ఐ జనార్ధన్ నాయక్,హెడ్ కానిస్టేబుల్ 3649 సంజయ్ కుమార్ శర్మ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా విక్రమ్ అనుమానాస్పదంగా కనిపించడంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో అతను చిన్న వ్యాపారులకు రూ.500 నకిలీ నోట్లను ఇచ్చి,ఒక్కో నోటుకు రూ.400 చొప్పున అసలు చిల్లర తీసుకుంటూ వాటిని చెలామణి చేస్తున్నట్లు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు.అతడిని తనిఖీ చేయగా రూ.500 ముఖ విలువ కలిగిన 16 నకిలీ నోట్లు లభించాయని తెలిపారు.విచారణలో ఈ నకిలీ నోట్లను తన స్నేహితుడు అశోక్ వద్ద నుంచి పొందినట్లు విక్రమ్ తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు.దీంతో నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకుని విక్రమ్‌ను అదుపులోకి తీసుకొని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అనంతరం అతడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ బి.శ్రావణ్ కుమార్ ప్రజలను అప్రమత్తం చేశారు.చిన్న వ్యాపారులు,వీధి వ్యాపారులు,దుకాణదారులు,సాధారణ ప్రజలు రూ.500 నోట్లను స్వీకరించే సమయంలో జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.ముఖ్యంగా రద్దీ సమయాల్లో కరెన్సీ నోట్లను తీసుకునే ముందు వాటిలోని భద్రతా లక్షణాలను పరిశీలించాలని,అనుమానం కలిగించే నోట్లను స్వీకరించవద్దని కోరారు.ఎవరైనా నకిలీ నోట్లను చెలామణి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు గమనిస్తే వారితో వాదనకు దిగకుండా వారి రూపురేఖలు,ఇతర వివరాలను గమనించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్100కు సమాచారం అందించాలని ఇన్‌స్పెక్టర్ బి.శ్రావణ్ కుమార్ సూచించారు.

# ముదిరాజుల హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలి:

**మంత్రి వాకిటి శ్రీహరి**

**పిల్లలకు నాణ్యమైన విద్య అందించి ప్రపంచ స్థాయిలో రాణించేలా చేయాలి**

**ముదిరాజుల సంఖ్యాబలాన్ని సామాజిక,రాజకీయ బలంగా మార్చుకోవాలి**




**నారాయణపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ):** ముదిరాజుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా,సమిష్టిగా ముందుకు సాగాలని రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమాభివృద్ధి,మత్స్య,యువజన సర్వీసులు,క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.ముదిరాజుల సమస్యలు, రిజర్వేషన్లు,సామాజిక అభివృద్ధి వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తాను ఎప్పటికీ వెనుకడుగు వేయబోనని మంత్రి స్పష్టం చేశారు.తన పదవిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా ముదిరాజు సమాజ ప్రయోజనాల కోసం ఉపయోగించడమే తన లక్ష్యమని అన్నారు. ముదిరాజులు సంఖ్యాపరంగా బలమైన సామాజిక వర్గమని,స్థానిక సంస్థల్లో సర్పంచులు,ఎంపీటీసీలు,ఎంపీపీలు,జడ్పీటీసీలు,కౌన్సిలర్లుగా పలువురు ప్రాతినిధ్యం వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సంఖ్యాబలాన్ని మరింత సామాజిక,రాజకీయ ప్రాతినిధ్యంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఎస్ఈఈపీసీ కులగణనలో ముదిరాజుల జనాభా సుమారు 26.36 లక్షలు,7.43 శాతంగా నమోదైనట్లు ప్రచురిత వివరాలు వెల్లడిస్తున్నాయని మంత్రి తెలిపారు.కులగణన ద్వారా ముదిరాజుల సంఖ్యాబలం స్పష్టమైందని,ఈ సమాచారాన్ని విద్య,ఉపాధి రాజకీయ ప్రాతినిధ్యం,సంక్షేమం వంటి అంశాల్లో విధానపరమైన చర్చలకు ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగేలా కులగణనలో లభించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ముదిరాజుల చరిత్రలో పండుగ సాయన్న గొప్ప స్ఫూర్తిగా నిలిచారని,పేదలు,బడుగు వర్గాల కోసం ఆయన చేసిన పోరాటాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మంత్రి సూచించారు.పండుగ సాయన్న జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వపరంగా గుర్తించే అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని,ముదిరాజు ప్రతినిధులతో కలిసి చేసిన ప్రయత్నాలకు ఫలితం లభించిందని మంత్రి తెలిపారు.ముదిరాజు కుటుంబాలు తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించి ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని సూచించారు.ముదిరాజు బిడ్డలు అమెరికాకు వెళ్లి ఉన్నత విద్య అభ్యసించడమే కాకుండా పెద్ద వ్యాపారవేత్తలుగా,ఐఏఎస్,ఐపీఎస్ అధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన మార్గమని,యువత ఉన్నత విద్య,ఉద్యోగాలు,వ్యాపారం,సాంకేతిక రంగాల్లో ముందుకు రావాలని సూచించారు.సమాజంలో ఇప్పటికే అనేక మంది ముదిరాజులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగారని,వారి సంఖ్య మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు.కులాభిమానం ఉండాలని,అయితే అది ఇతర సమాజాలతో విభేదాలకు దారితీయకుండా అందరితో కలిసి ముందుకు సాగాలని మంత్రి సూచించారు.రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఐక్యంగా పోరాడాలని అన్నారు.అందరూ ఒకే మాటపై నిలబడితేనే హక్కులను సాధించుకునే అవకాశం ఉంటుందని, చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరిగితేనే సమాజ సమస్యలను బలంగా వినిపించగలమని పేర్కొన్నారు.ముదిరాజుల హక్కుల సాధనకు సంబంధించిన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి కొనసాగిస్తానని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చే ప్రక్రియను ప్రారంభించే అంశంపై ప్రభుత్వం ఆలోచనలో ఉందని ఆయన పేర్కొన్నారు.ముదిరాజు సమాజం,పిల్లల భవిష్యత్,రాబోయే తరాల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

–రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా??సిద్ధం.ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్‌లో ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల ప్రచార ర్యాలీ



**జహీరాబాద్ :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం శ్రామిక వర్గం, ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఆర్టీసీ యూనియన్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని ఘర్ ధాబా నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రచార ర్యాలీలో తెలంగాణ ఆర్టీసీ యూనియన్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొంతు రామ్మోహన్, ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల నూతన అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ అశ్వత్థామ రెడ్డి కలిసి డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల సుదీర్ఘకాల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే పోరాటాల అనుభవం ఉన్న బొంతు రామ్మోహన్ నేతృత్వంలో జలమండలి ఎన్నికల్లో విజయం సాధించిన రీతిలోనే, రాబోయే ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలు ఘనవిజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి. నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యూనూస్, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, జమిలాలోద్దిన్, జావిద్,అరుణ్ కుమార్,నిజాం,ఖదీర్,అతిక్,సీడీసీ డైరెక్టర్ మల్లారెడ్డి,సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,ఇమామ్ పటేల్,బర్కత్ మరియు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగ, కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాల్వంచ పట్టణం కాపు సంఘం సీనియర్ నాయకులు

**ఎడవల్లి కృష్ణ గారి స్వగృహంలో ఎడవెల్లి కృష్ణ గారు వై ఆర్ నాయుడు గారు (డిష్ నాయుడు) నూకల రంగారావు గార్ల ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టా పురుషోత్తం గారికి ఘన సన్మానం**




**భద్రాద్రి కొత్తగూడెం :** పాల్వంచ పట్టణం కాపు సంఘం సీనియర్ నాయకులు కృష్ణ గారు స్వగృహంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు ఎడవల్లి కృష్ణ గారు వై ఆర్ నాయుడు గారు (డిష్ నాయుడు) మరియు నూకల రంగారావు గార్ల ఆధ్వర్యంలో కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టా పురుషోత్తం గారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ కార్పొరేటర్లు భీమా శ్రీధర్ రావి రాంబాబు గారు కాపు సంఘం రాష్ట్ర నాయకులు బాపట్ల మురళి గారు మల్లేష్ గారు తోట రామకృష్ణ గారు బోసు బాబు గారు జొన్నాడ కృష్ణ రామదాసు రాము అనిల్ కృష్ణారావు అంజయ్య గిరి గాంధీ గారు సాంబశివరావు గారు తదితరులు పాల్గొని పుట్టా పురుషోత్తం గారికి ఘన సన్మానం చేశారు

## సెయింట్ జోసెఫ్ కో కేథడ్రాల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం



**ఖమ్మం :** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గలగుట్టలబజార్ అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మం చర్చి సెయింట్ జోసెఫ్ కో కేథడ్రాల్ గుట్టల బజారు నందు మొక్కలుబహుకరించిన సంగస్తులు కు మరియు వారితోపాటు మొక్కలు నాటిన రెవరెండ్ ఫాదర్ తలపనేని అంతోని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లు నాటి మానవాళి మనుగడకు దోహదపడాలని ఫాదర్ అన్నారు ఈ కార్యక్రమంలో సుపీరియర్ సిస్టర్ సుందరి సిస్టర్స్ ఎం ప్రసాద్ కమిటీ సభ్యులు పెద్దలు స్త్రీలు పురుషులు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# జిల్లాస్థాయి ఉపన్యాస పోటీల్లో జన్నారం విద్యార్థినుల ప్రతిభ..





ప్రథమ,తృతీయ బహుమతులు కైవసం..రాష్ట్ర స్థాయికి ఆకుల స్పందన ఎంపిక

**జన్నారం,సెప్టెంబర్26(సూర్యరేఖ)**దతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు--2026 సందర్భంగా మంచిర్యాల జిల్లా స్థాయిలో వివిధ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు తమ ప్రతిభను చాటుకుని కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారు.జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ చదువుతున్న ఆకుల స్పందన ఉపన్యాస పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకుంది.జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన ఆకుల స్పందన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ విద్యార్థిని సిపూరి అలేఖ్య ఉపన్యాస పోటీల్లో తృతీయ బహుమతి సాధించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకుంది.ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఎం.అంజయ్య పాల్గొన్నారు.విద్యార్థినులు సాధించిన విజయంపై ప్రభుత్వ జూనియర్ కళాశాల జన్నారం ప్రిన్సిపాల్ ఎం.విజిత్ కుమార్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యాపక బృందం జి.బాబురావు ,ఎం. సాయికుమార్, ఎం.రవీందర్, సిహెచ్. మోహన్,వై.నాగేశ్వరరావు, ఎ.దేవేందర్,బి. కర్ణాకర్,ఎం.కుమారస్వామి,ఎన్.శివరాం,పి. కొమురయ్య, ఏ.అనిత తదితరులు విద్యార్థినులను అభినందించారు.జిల్లా స్థాయి ఉపన్యాస పోటీల్లో ప్రథమ,తృతీయ బహుమతులు సాధించడం,అలాగే ఆకుల స్పందన రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు కల్పించాలి..







ఉద్యమకారుడు బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్

**ఉప్పల్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**దతెలంగాణ ఉద్యమ ఫోరం 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉప్పల్ రింగ్‌రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఉద్యమకారుల బస్సు యాత్రను తెలంగాణ ఉద్యమకారుడు,బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి ఉద్యమకారులు తరలివెళ్లారు.తెలంగాణ ఉద్యమ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణను ఆత్మగౌరవానికి ప్రతీకగా,దేశంలో 29వ రాష్ట్రంగా సాధించేందుకు ఉద్యమకారులు ముందువరుసలో నిలిచి పోరాడారని తెలిపారు. ముఖ్యంగా అమరవీరుల కుటుంబాలు,కవులు, కళాకారులు,ఉద్యోగులు,జర్నలిస్టులు తదితరులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని,వారి పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక ఉన్న ప్రధాన సంకల్పాలు నీళ్లు,నిధులు, నియామకాలు,సామాజిక తెలంగాణ అని భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు.అయితే రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ లక్ష్యాల సాధన దిశగా పాలకులు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు కనీస గుర్తింపు కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక జరిగిన ఉద్యమాన్ని,ఉద్యమకారుల త్యాగాలను మరోసారి గుర్తు చేయడానికే తెలంగాణ ఉద్యమ ఫోరం ఆధ్వర్యంలో 9వ వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి అమరవీరుల కుటుంబానికి,ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి రాష్ట్రంలో వారికి రావాల్సిన గుర్తింపు,గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరగాలంటే ఉద్యమకారుల సేవలను గుర్తించి తగిన గౌరవం, గుర్తింపు కల్పించాలని నేర్ధం భాస్కర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు జిల్లాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో 'సీపీఆర్'? చేద్దాం-ఆగిపోయిన గుండెను బతికిద్దాం!!

గుండెను కాపాడుకుందాం..హాయిగా జీవిద్దాం

తాళ్లకుంటలో ప్రపంచ హృదయ దినోత్సవం..

అత్యవసర చికిత్సపై ప్రజలకు అవగాహన ..

మైత్రి ఆసుపత్రి సీనియర్ కార్డియాలజీ వైద్యులు డాక్టర్ సాదిక్ ఆజాం,రంగా శ్రీకాంత్



**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** అత్తాపూర్ సర్కిల్ పెద్ద తాళ్ల కుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరం జరిగింది.మైత్రి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో గుండెపోటు వస్తే అత్యవసర చికిత్స ఎలా అందించాలి,ఏ విధంగా సిపిఆర్ చేయాలి అనే విషయాలను మైత్రి ఆసుపత్రి సీనియర్ కార్డియాలజీ వైద్యులు డాక్టర్ సాదిక్ ఆజాం,రంగా శ్రీకాంత్ ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటైన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. స్థానికులు పెద్ద సంఖ్యలో వచ్చి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా మైత్రి ఆసుపత్రి సీనియర్ కార్డియాలజీ వైద్యులు డాక్టర్ సాదిక్ ఆజాం,రంగా శ్రీకాంత్,లు మాట్లాడుతూ... తగిన వ్యాయామం లేకపోవటం,రోజువారీ ఆహారంలో తేడాలు,జంక్‌ఫుడ్ తినడంతో రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయి రక్త సరఫరాను అడ్డుకోవడం వల్ల ఈ ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. సగటున సంవత్సరానికి 2లక్షల మంది గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారని..అందులో కార్డియాక్ అరెస్ట్ తీవ్రంగా ఉందని తెలిపారు.సీపీఆర్ అనే ఆయుధంతో గుండె పోటు వచ్చిన వారిని బ్రతికించే అవకాశం ఉందని అన్నారు.ఐతే మొదటగా సీపీఆర్ అనే ప్రక్రియ గురించి విద్యార్థి దశలో ఉన్నప్పుడే అవగాహన కల్పించడం ద్వారా ఆసుపత్రికి వెళ్లేలోపు వారికి గుండె కొట్టుకునే విధంగా చేయడం సాధ్యమవుతుందని తెలిపారు.సీపీఆర్ పై అవగాహన కలిగిఉంటే సాధారణ పౌరులను ప్రాణరక్షకులుగా మార్చగలదన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద తాళ్ల కుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బర్ల జంగన్న,ప్రధాన కార్యదర్శి దుర్గా దాస్,మల్లికార్జున్ రెడ్డి,కొండమీది హరినాథ్ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,పుర ప్రముఖులు కోలన్ సుభాష్ రెడ్డి,మల్లారెడ్డి, విజయ్,పోరెడ్డి ధర్మారెడ్డి, పాత్రికేయులు మ్యడం మధుసూదన్,వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు..

జనసమితి కార్యాలయంలో బాపూజీ 111వ జయంతి వేడుకలు..



**సికింద్రాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**తెలంగాణ ఆత్మ గౌరవం కోసం,రాష్ట్ర సాధన కోసం, సామాజిక న్యాయం కోసం అనునిత్యం పరితపిస్తూ పోరాడిన పోరాట ధీరుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ జన సమితి థియేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నరసయ్య కొనియాడారు.తెలంగాణ జన సమితి అనుబంధ బీసీ జన సమితి,బాపూజీ 111వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నరసయ్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...నిజం వ్యతిరేక ఉద్యమం,స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న స్ఫూర్తితో కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో సైతం ముందు బాగాన నిలిచారని అన్నారు.1969లో మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ స్వరాష్ట్రం సిద్ధించేంతవరకు పదవులను తీసుకోనని శబదం చేసిన నిజాయితీ రాజకీయ నాయకుడు అని ప్రశంసించారు.సామాజిక న్యాయం కోసం పోరాటమే ఆయనకు జన సమితి అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు ఎం.లక్ష్మణ్, పి.జయపాల్ రెడ్డి,నగరనాయకుడు కాకునూరి సుధాకర్,సదానంద్,వసంత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు..

జన సమితి కార్యాలయంలో బాపూజీ111వ జయంతి వేడుకలు




**హైదరాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**తెలంగాణ ఆత్మ గౌరవం కోసం,రాష్ట్ర సాధన కోసం, సామాజిక న్యాయం కోసం అనునిత్యం పరితపిస్తూ పోరాడిన పోరాట ధీరుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ జన సమితి థియేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నరసయ్య కొనియాడారు.తెలంగాణ జన సమితి అనుబంధ బీసీ జన సమితి బాపూజీ 111వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నరసయ్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...నిజం వ్యతిరేక ఉద్యమం,స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న స్ఫూర్తితో కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో సైతం ముందు బాగాన నిలిచారని అన్నారు.1969లో మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ స్వరాష్ట్రం సిద్ధించేంతవరకు పదవులను తీసుకోనని శబదం చేసిన నిజాయితీ రాజకీయ నాయకుడు అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు ఎం.లక్ష్మణ్, పి.జయపాల్ రెడ్డి,నగరనాయకుడు కాకునూరి సుధాకర్, సదానంద్,వసంత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు..



**హైదరాబాద్,సెప్టెంబర్27 (సూర్యరేఖ)** తెలంగాణ ఆత్మగౌరవం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ మార్గదర్శి కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ,తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ కోసం బాపూజీ చేసిన త్యాగాలు,సామాజిక న్యాయం కోసం ఆయన సాగించిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ జి.రఘు,దాస సురేష్,మొహమ్మద్ జహంగీర్‌తో పాటు పద్మశాలి కులబంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాపూజీ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం,తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు.

# తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ





### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**చిలుకానగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**స్వాతంత్ర్య సమరయోధులు,తెలంగాణ ఉద్యమ మార్గదర్శి కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్‌లోని చిల్కానగర్ చౌరస్తాలో శ్రీభక్త మార్కండేయ చిలుకానగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సకినాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని,ఎమ్మెల్యే, మంత్రి పదవులను సైతం త్యజించి ప్రజా ఉద్యమాలకు అంకితభావంతో సేవలందించారని అన్నారు.బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.తెలంగాణ సమాజం కోసం ఆయన చూపిన మార్గం,సేవా స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సమాజంలో సమానత్వం,సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు,వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి..

### మాజీ కౌన్సిలర్ బిజెపి సీనియర్ నాయకులు కేశవరం ఆంజనేయులు



**మల్లాపూర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీనియర్ సిటిజన్లకు సంబంధించిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మల్లాపూర్ మాజీ కౌన్సిలర్,బీజేపీ సీనియర్ నాయకులు,సీనియర్ సిటిజన్స్ చీఫ్ అడ్వైజర్ కేశవరం ఆంజనేయులు డిమాండ్ చేశారు.అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఓల్డర్ పర్సన్స్)సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో వృద్ధుల గౌరవార్థం,వారి హక్కులు,ఆరోగ్యంపై అవగాహన వారి హక్కుల పరిరక్షణకై అక్టోబర్ 1న "జాగో సీనియర్ సిటిజెన్"చలో రవీంద్రభారతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.సమాజ నిర్మాణంలో సీనియర్ సిటిజన్ల పాత్ర ఎంతో కీలకమని,వారి అనుభవం,సేవలు,సూచనలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆంజనేయులు అన్నారు.వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు.సీనియర్ సిటిజన్లకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు,కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాల ప్రయోజనాలు వారికి పూర్తిస్థాయిలో అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.సీనియర్ సిటిజన్ల హక్కులు,ఆరోగ్యం,సంక్షేమంపై సమాజంలో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని,వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు,స్వచ్ఛంద సంస్థలు,ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని కేశవరం ఆంజనేయులు పిలుపునిచ్చారు.

## ఆరోపణలకు ఆధారాలెక్కడ రుజువు చేస్తే,ఎలాంటి చర్యలకైనా సిద్ధం..

### దావ రమేష్



**బెల్లంపల్లి,సెప్టెంబర్27(సూర్యరేఖ)** తనపై,తన భర్తపై 6వ వార్డు కౌన్సిలర్ రజిత చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నాయకు రాలు దావ రమేష్ అన్నారు. ఆరోపణలకు ఆధారాలు ఉంటే బహిర్గతం చేయాలని,రుజువు చేస్తే ఎలాంటి చర్యలకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఇటీవల కౌన్సిలర్ రజిత తమపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించిన దావ రమేష్, వాటికి ఆధారాలు చూపించేందుకు ఇప్పటికే ఒక రోజు సమయం ఇచ్చామని తెలిపారు.అయితే ఇప్పటివరకు ఒక్క ఆరోపణకు కూడా ఆధారం చూపలేదన్నారు.6వ వార్డుకు సంబంధించిన ఆర్పీ వ్యవహారంతో తమకు ఎలాంటి సంబంధం లేదని, అది పూర్తిగా మెప్మా విభాగానికి సంబంధించిన అంశమని తెలిపారు.సదరు ఆర్పీ విషయంలో అధికారులు గత కొన్ని నెలలుగా విచారణ నిర్వహించి,చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో తమ ప్రమేయం ఉందని,ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు.చైర్ పర్సన్ దావ స్వాతి మాట్లాడుతూ. ..కౌన్సిలర్ రజితను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని,తన భర్త ఒత్తిడి చేశారని, బెదిరించారని చేసిన ఆరోపణలు కూడా పూర్తిగా అవాస్తవమని అన్నారు.అందుకు సంబంధించిన ఆధారాలు ఉంటే చూపించాలని,రుజువు చేస్తే ఎలాంటి చర్యలకైనా సిద్ధమని తెలిపారు.కౌన్సిలర్ రజితకు మరో రోజు సమయం ఇస్తున్నామని, ఈలోగా చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.రాజకీయ ఆరోపణలకు సమయం కేటాయించే బదులు ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన 6వ వార్డు అభివృద్ధి,ప్రజల సంక్షేమంపై దృష్టి సారిస్తే బాగుంటుందని సూచించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నివాళులు..

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు,బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్థం భాస్కర్ గౌడ్

**ఉప్పల్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం ఉప్పల్ రింగ్ రోడ్డులోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నిర్థం భాస్కర్ గౌడ్,డాక్టర్ చీమ శ్రీనివాస్ హాజరై బాపూజీ సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ ఆత్మగౌరవం,ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నరేందర్,లక్ష్మి,సురేందర్ రెడ్డి,సంతోష్ తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించారు.తెలంగాణ ఉద్యమ చరిత్రలో బాపూజీ చేసిన సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.



## కార్వాన్ పద్మశాలి సంఘం,యువజన సంఘం,మహిళా సంఘంల నేతలు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళులు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** కార్వాన్ మార్కండేయ భవనం నందు పద్మశాలి సంఘం,కార్వాన్ పద్మశాలి యువజన సంఘం,మహిళా సంఘం,ల ఆధ్వర్యంలో నేతలు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగాఘనంగా నివాళు లర్పించి,అయన 111వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్వాన్ పద్మశాలియువజన సంఘం అధ్యక్షులు జితేందర్ మాట్లాడుతూ...తెలంగాణ ఆత్మగౌరవం,బడుగు, బలహీన వర్గాల హక్కులు,సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు.నిస్వార్థ ప్రజాసేవకు,విలువలతో కూడిన రాజకీయ జీవితానికి,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన జీవితం ఒక గొప్ప ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉత్తరపల్లి కృష్ణ,యువజన సంఘం సలహాదారులు అంబటి సంతోష్,గోపాల్,పాండు,క్రాంతి,గణేష్, మధుసూదన్,పండరి,మహిళా సంఘం అధ్యక్షురాలు సింద్రాలు లావణ్య,అమృతవర్ స్వప్న, పద్మ ,జయమ్మ, సునీత,తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## బి.సి ఐక్య వేదిక,కార్వాన్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మన్ బాపూజీ జయంతి వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** ఆచార్య కొండా లక్ష్మన్ బాపూజీ జయంతీ వేడుకలు పురస్కరించుకొని తాళ్లగడథ,శారదనగర్ చౌరస్తాలోని జ్యోతి రావ్ పూలే విగ్రహం ఆవరణలో బి.సి ఐక్య వేదిక,కార్వాన్ పద్మ శాలి సంఘం సంయుక్తంగా ఆచార్య కొండా లక్ష్మన్ బాపూజీ జయంతీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిసి ఐక్య వేదిక అధ్యక్షులు కొల్లూరీ అనీల్ కుమార్ అధ్యక్షుతన జరిగిన ఈ కార్యక్రమానికి అతిథులుగా బీఆర్ఎస్ నాయకులు జీవన్ సింగ్,అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగౌడ్,అతిథులుగా పద్మశాలి యూవజన సంఘం అధ్యక్షులు జల్ద జితేందర్,పద్మశాలి సంఘం అధ్యక్షులు కృష్ణ,కార్యదర్శి గోపాల్,పద్మశాలి మహిళ సంఘం సిద్దిరాల లావణ్య,ల బృందం పాల్గొని నివాళులర్పించారు.అనంతరం వారుమాట్లాడుతూ...తెలంగాణ కోరకు మంత్రి పదవిని వదులుకున్న త్యాగాశీలియని,సాయుధ పోరాట కాలంలో ప్రదర్శించిన ధైర్య సాహసాలు,చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత,శ్రీకొండా లక్ష్మన్ బాపూజీ త్యాగాలను, పోరాటస్ఫూర్తిని స్మరించుకొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డిజ్వర్ సింగ్,బండారి వెంకటేష్,అంబటి సంతోష్ నేత,బీఆర్ఎస్ శ్రీదర్ సాగర్,బీ.సి.ఐక్య వేదిక ఉపాధ్యక్షులు వెంకటేశ్,పంబి శ్రీనివాస్,కార్యదర్శి నర్సింగ్ రావు రేంజ్,ఆమంచి రాకేష్ కుమార్,గోవర్ధన్,వెంకటేష్ సాగర్,సునీల్ యాదవ్,బాలాజీ నగర్ వెంకటరమణ,పల్లె పాండు,శ్రీకాంత్,గణేష్,క్రాంతి,మంజుల,స్వప్న తదితర వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని నివాళులర్పించి బాపూజీ సేవలు కొనియాడారు.

## ఎడ్లబండ్లపై ఇసుక రవాణా..

**నిజాంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)**మండల కేంద్రానికి ఎడ్లబండ్లపై ఇసుకను తరలిస్తూ విక్రయిస్తున్నట్లు స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి.సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామం నుంచి ఎడ్లబండ్లపై ఇసుకను నిజాంపేటకు తరలిస్తున్నట్లు సమాచారం.ఒక్క ఎడ్లబండి ఇసుకను సుమారు రూ.1,700కు విక్రయిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ఎడ్లబండ్ల ద్వారా ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, పలువురు విమర్శిస్తున్నారు.ఇసుక రవాణాపై అధికారులు దృష్టి సారించి,నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న రవాణాపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# తెలంగాణ కోసం బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయం..

**కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా ఆదివారం రవీంద్రభారతిలోని ఘనంగా ఆయన జయంతి వేడుకలు..**



**సికింద్రాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం, పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జాతీయ చేనేత అధ్యక్షులు,కొండా లక్ష్మణ్ బాపూజి కమిటి కన్వీనర్ డాక్టర్ చిక్క దేవదాసు అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజి 111వ జయంతి సందర్భంగా ఆదివారం రవీంద్రభారతిలోని ఘనంగా ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో జాతీయ చేనేత అధ్యక్షులు,కొండా లక్ష్మణ్ బాపూజి కమిటి కన్వీనర్ డాక్టర్ చిక్క దేవదాసు,బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్,పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి,ఎస్టి,బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్,లు ముఖ్యఅతిథిలుగా పాల్గొని అయిన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ చిక్క దేవదాసు మాట్లాడుతూ...తెలంగాణ ఆత్మగౌరవం,బడుగు బలహీన వర్గాల హక్కులు,సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు.పదవులు,అధికారాల కంటే ప్రజల హక్కులకే ప్రాధాన్యమిస్తూ జీవితాంతం ప్రజాసేవకు అంకితమైన మహనీయుడిగా ఆయన సేవలను వారు కొనియాడారు.తెలంగాణ సమాజం కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని,ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కత్తుల సుదర్శన్,జిఎస్ కల్లేపల్లి రాజు, బీసీ రాజాధికార అధ్యక్షులు దాసు సురేష్,టిపిఎస్ ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు,డబ్ల్యూడబ్ల్యూటి సామాజిక అధ్యక్షురాలు రూపసదాశివ్ గుంటకల్, తెలంగాణ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ అంబటి శ్రీనివాస్,మంద మురళి,వల్లపు కృష్ణమూర్తి, చింతకింది మల్లేష్,మర్పల్లి రవి,ఒగ్గు శ్రీధర్,ఆమంచ రామకృష్ణ,అంకం భరత్,మంద ఈశ్వర్,గబ్బెట రాజు, ఆమంచ శంకర్,దాస రాజేశ్వర్,బొమ్మ నరేందర్,బొమ్మ శ్రీధర్,బింగి నరసింహ,పెండం మనోహర్,ఇప్పరపల్లి ఆడెపు శ్రీరాములు,బొడ్డు సంతోష్, వల్లపు మురళి,కారం పూరి గణేష్,ఆమంచ మార్కండేయ అలగంటి తిరుపతి,చలవేరి రామకృష్ణ,వెల్దండ రాము,స్వర్గం బాబురావు,తౌటం సతీష్,దిండిగళ్ళ శ్రీకాంత్,తిరుమల రవి,చింతకింది సాయికిరణ్,తిరుమల సంతోష్,కర్నాటి ఆనంద్ కుమార్,ఆనందస్,జక్క శ్రీహరి,కరుణాకర్,తడక వినోద్ కుమార్,భోగ సంజీవ్ కుమార్,శ్యామల శివకుమార్, పులిశివ,శ్రీరామదాసు,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలి..

**సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్**



**సికింద్రాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలాని బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు,ఎస్సి,ఎస్టి,బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు.హైదరాబాద్ ట్యాంక్‌బండ్ జలవిహార్‌లో తెలంగాణ ఉద్యమ నేత,స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ప్రజల హక్కుల కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు వక్తలు స్మరించుకున్నారు.సామాజిక న్యాయం, సమానత్వం ,ప్రజాసేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కత్తుల సుదర్శన్,ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజు, బీసీ రాజాధికార అధ్యక్షులు దాసు సురేష్,టిపి ఎస్ ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు ,డబ్ల్యూడబ్ల్యూటి సామాజిక అధ్యక్షురాలు.రూపసదాశివ్,గుంటకల్ తెలంగాణ యూత్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, చింతకింది మల్లేష్,మంద మురళి,బొమ్మ నరేందర్, గోలి జనార్ధన్,మరిపల్లి రవి,ఒగ్గు శ్రీధర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం శ్రీసమ్మక్క-సారలమ్మ మినీ జాతర తేదీలు ఖరారు..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 27(సూర్యరేఖ)** ములుగుజిల్లా తాడ్వాయి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మేడారంలో జరిగే శ్రీసమ్మక్క-సారలమ్మ మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి.మేడారంలోని 'పూజారుల (వడ్డెలు )సంఘం' సభ్యులు మినీ జాతర నిర్వహణ తేదీలను అధికారికంగా ప్రకటించారు.ఈ మేరకు పంచాయతీరాజ్,స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రివర్యులకు లేఖ ద్వారా వివరాలను తెలియజేశారు.2027లో జరుగనున్న సమ్మక్క-సారలమ్మ మినీ జాతర తేదీల వివరిస్తూ.. .2027ఫిబ్రవరి 17బుధవారం,18 గురువారం,19శుక్రవారం,20శనివారం అనగా పైన తెలిపిన నాలుగు రోజులు అమ్మవార్ల జాతర అమ్మవారి ఉత్సవాలు,పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. పూజారుల సంఘం నాయకులు మరియు వడ్డెలు ఈ వివరాలను ధృవీకరిస్తూ లేఖపై సంతకాలు చేశారు.

## సిఆర్పి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం..



**అందోల్ ప్రతినిధి,సెప్టెంబర్27(సూర్యరేఖ)**ఆందోల్ మండలంలోని నేరేడిగుంట గ్రామంలో స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు సీఆర్పీఎఫ్ అన్ని రకాలుగా అండగా ఉండి ఆదుకుంటుందని ఆందోల్ క్లస్టర్ అధ్యక్షురాలు స్వప్న అన్నారు.సీఆర్పీఎఫ్ ద్వారా గ్రామంలోని పేదరిక నిర్మూలనకు కృషి చేస్తూ మహిళా సాధికారత ను పెంపొందించడమే లక్ష్యంగా పని చేస్తుందని కొనియాడారు.ఇందులో మహిళలకు వ్యక్తిగత ఋణాలకు కూడా మా సీఆర్పీఎఫ్ ద్వారా సహాయం చేస్తామని చెప్పడం జరిగింది.ప్రతీ నెలా గ్రామ మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశానికి అందరూ హాజరు కావాలని కోరారు.ఉల్లాస్ ప్రోగ్రాం ద్వారా గ్రామ సమైక్య సహాయకులు బత్తిని సునీత మరియు మదుపతి అశోక్ స్వయం సహాయక సంఘాలకు అన్ని రకాలుగా సహాయం చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు.గ్రామంలోని మహిళా సంఘాలకు రాత్రి పూట అక్షరాభ్యాసం నేర్పిస్తామని పేర్కొన్నారు.గ్రామంలోని 60గ్రూపులకు అన్ని రకాలుగా ఆర్థికంగా సామాజికంగా మహిళా సాధికారతకు లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీఆర్పీఎఫ్ అధ్యక్షులు మరియు శిక్షణా నిర్వాహకులు స్వప్న,వసంత మరియు గ్రామ వివోఏలు సునీత,అశోక్,అనుసూజ, రేణుక,సుగుణమ్మ,మంజూల ,రాధిక,మంజూల , లక్ష్మీ,బూదెమ్మ,మంగలి సుజాత,ప్రమీల మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ సేవా సంఘం మాజీ అధ్యక్షులు కిష్టయ్య మృతికి పరమేశ్వర్ రెడ్డి నివాళులు..



**చిల్కానగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**ఎస్సీ సేవా సంఘం మాజీ అధ్యక్షులు,చిల్కానగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిష్టయ్య అకాల మృతి పట్ల ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.కిష్టయ్య మృతి విషయం తెలుసుకున్న పరమేశ్వర్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.కిష్టయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని,పార్టీకి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శనీయం..

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**అందోల్ ప్రతినిధి,సెప్టెంబర్27(సూర్యరేఖ)**తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక సమానత్వం,సామాజిక న్యాయం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను సంగారెడ్డిలోని ఫ్రూట్ రీసెర్చ్ స్టేషన్(ఎఫ్ఆర్ఎస్)వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,శాసనసభ్యులు చింతా ప్రభాకర్,లు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కులు,సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.సమాజంలోని అణగారిన,వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాపూజీ చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవ మార్గాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్,అధికారులు,వివిధ కుల సంఘాల నాయకులు,ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్తంభాన్ని చుట్టుముట్టిన పిచ్చిమొక్కలను తొలగించిన విద్యుత్ అధికారులు..



**నిజాంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)** మండల కేంద్రంలో విద్యుత్ స్తంభాన్ని పిచ్చిమొక్కలు చుట్టుముట్టడంతో పాటు,స్తంభానికి ఉన్న విద్యుత్ వైర్లు అస్తవ్యస్తంగా ఉన్న విషయంపై "సూర్యరేఖ" దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన విద్యుత్ అధికారులు ఆదివారం స్తంభం చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు,చెట్ల కొమ్మలను లైన్మెన్ బైరి రమేష్ ఆధ్వర్యంలో తొలగించారు.దీంతో సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు విద్యుత్ అధికారులకు,సూర్యరేఖ దినపత్రికకు ధన్యవాదా లు తెలిపారు.

## ప్రతి మహిళ అక్షరాస్యత సాధించాలి..

**ఏపీఎం అశోక్**




**నిజాంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)**ప్రతి మహిళ అక్షరాస్యత సాధించాలని ఏపీఎం అశోక్ అన్నారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామైక్య సమాఖ్య సంఘ సభ్యులకు'ఉల్లాస్'కార్యక్రమంలో భాగంగా అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తూ చదువు నేర్పించారు.అనంతరం వాలంటీర్లకు రాత పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ చలిమేటి నరేందర్,వీఓఏలు లక్ష్మి,సౌందర్య,పద్మ,వనజ,రాణి, లెర్నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక దినోత్సవ సమావేశానికి హాజరైన గౌడ సంఘం..

**నిజాంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)**ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మెదక్‌లో నిర్వహించిన సమావేశానికి నిజాంపేట మండల గౌడ సంఘ సభ్యులు తరలివెళ్లారు.కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్, ఆర్డీవో రమాదేవి,వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.పర్యాటక రంగ అభివృద్ధి,చారిత్రక ప్రదేశాల ప్రాధాన్యతపై నిర్వహించిన సమావేశంలో గౌడ సంఘ సభ్యులు బజార్ సిద్ధగౌడ్,జీడి రాములు గౌడ్,మల్లేశంగౌడ్,స్వామిగౌడ్ ,అంజాగౌడ్ ,బాలాగౌడ్, కిషన్ గౌడ్,యాదగౌడ్,నర్సాగౌడ్,వెంకట్ గౌడ్, రంగమొల్ల అంజాగౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందమళ్ళ ఆనంద్ గౌడ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి ప్రభు పూజారితో పాటు రాష్ట్ర నాయకులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 1969లో జరిగిన తొలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ అని పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమం సమయంలో తన ఇంటినే కార్యాలయంగా చేసి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటానికి అండగా నిలిచారన్నారు.

### రామంతాపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు..

**రామంతపూర్,సెప్టెంబర్ 27(సూర్యరేఖ)** రామంతాపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను రామంతాపూర్ మెయిన్ రోడ్డు వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్,స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు గొరిగే కృష్ణ,దేవసాని బాలచందర్,పోతగాని గోపాల్ గౌడ్,వేములకొండ సోమశేఖర్ గౌడ్ ,రవీందర్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,గంధం నాగేశ్వరరావు,పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీకొండ కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి సిరిసాల విజయ ప్రకాష్ ,కోశాధికారి కొంగరి బాలచంద్రయ్య ,సలహాదారులు పి.వి.రాం నర్సయ్య, గుండ్ల రవీంద్ర కుమార్,ఉపాధ్యక్షులు వర్కల స్వామి , ఏలే రమేష్ ,సంగిశెట్టి యాదగిరి,సహాయ కార్యదర్శి రాపోలు శేఖర్,సంయుక్త కార్యదర్శి గజం మురళి, సహాయ కోశాధికారి దునుక మురళి,కార్యనిర్వాహక సభ్యులు సంఘం వేణు,మునగపాటి నరసింహ, కార్యవర్గ సభ్యులు ఉలుగొండ నారాయణ దాసు, పండాల నర్సింలు,గారిపల్లి లక్ష్మీనారాయణ,గంజి సురేష్,మిరియాల సందీప్,గంజి గణేష్,ఈడెం బాలు, జన్ను వెంకటయ్య,వర్కాల పెంటయ్య, ఫౌండర్ సభ్యులు సకినాల కృష్ణ,రాపోలు రాములు,తిరందాసు వెంకటేష్ ,గుర్రం అంబయ్య, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వనం యాదగిరి,వైస్ చైర్మన్ రాపోలు రామచంద్రం,ఫౌండర్లు చింతల సత్యనారాయణ,తిరందాసు శేషయ్య,చిక్క సత్యనారాయణ,బిక్షమయ్య,వీరేశం, గంజి వెంకటేష్ ,చింతకింది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం పెద్దలు కొండా లక్ష్మణ్ బాపూజీ గారు తెలంగాణ కోసం చేసిన త్యాగాలను, సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

# బాపూజీ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి..

### ఉపకులపతి డా.దండ రాజిరెడ్డి

**ములుగు,సిద్దిపేట,సెప్టెంబర్ 27(సూర్యరేఖ)**శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు,అభ్యున్నతికి కృషి చేసిన శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని బాపూజీ విగ్రహానికి ఉపకులపతి డా.దండ రాజిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉపకులపతి బాపూజీ సేవలను స్మరించుకున్నారు.ఉపకులపతి డా.దండ రాజిరెడ్డి మాట్లాడుతూ...శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజల హక్కులు,సామాజిక న్యాయం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు.తెలంగాణ ప్రాంత అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న అనేక మంది సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం దేశం అభివృద్ధి రెండో దశలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని ఉపకులపతి అన్నారు.భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నిరంతరం శిక్షణ కార్యక్రమాలు,నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుని,తమ నైపుణ్యాలను నవీకరించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు(ఏఐ),రిమోట్ సెన్సింగ్, జిఐఎస్,డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతికతలను ఉద్యాన రంగంలో వినియోగించడంపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు.సాంకేతికతను నేర్చుకోవడంతో పాటు, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయడం ద్వారా విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు



కావాలని పిలుపునిచ్చారు.రైతుల సమస్యలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పరిష్కారాలు చూపే విధంగా విశ్వవిద్యాలయంలో పరిశోధనలు కొనసాగాలని డా.దండ రాజిరెడ్డి అన్నారు.ఉద్యాన రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు,విద్యార్థులు నిరంతరం సాంకేతిక పరిజ్ఞానాన్ని నవీకరించుకోవాలని సూచించారు. బాపూజీతో పాటు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు,సేవలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఏ.భగవాన్,పరిశోధనా విభాగం సంచాలకులు డాక్టర్ డి.లక్ష్మీనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌డైరెక్టర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డా.ఎన్. సీనివాసన్,సహాయ కంప్ట్రోలర్ చెంచు రామయ్య,ఎ.ఇ. రమేష్, విద్యార్థులు,బోధన, బోధనేతర,అవుట్‌సోర్సింగ్ మరియు ఒప్పంద సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మేడ్చల్‌లో నిర్వహించే కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీని విజయవంతం చేయండి..

### పరమేశ్వర్ రెడ్డి పిలుపు

**ఉప్పల్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**మేడ్చల్‌లో సెప్టెంబర్ 28న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సోమవారం ఉదయం10గంటలకు మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం నుంచి మేడ్చల్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష ధోరణికి నిరసనగా,ఎస్ఐఆర్ ప్రక్రియలో జరిగిన అక్రమాలపై ఏఐసీసీ,టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్



గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు .ప్రజాస్వామ్య పరిరక్షణ,ఓటు హక్కు పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,ఎస్సీ,బీసీ సెల్ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ విభాగాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో అంబటి శ్రీనివాస్ ఘన నివాళ్లు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్27 (సూర్యరేఖ)** సమాజంలో సమానత్వం ,బహుజనాల ఆత్మగౌరవం,అదే నా జీవిత లక్ష్యం అని తెలంగాణ కోసం తొలి,మల్లీ దశ తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ జాతిపిత,మహోన్నత నాయకుడు శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జన్మదినోత్సవ పురస్కరించుకొని హైదరాబాద్ ట్యాంక్బండ్ జలవిహార్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవ సమితి వైస్ చైర్మన్,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం స్టేట్ యూత్ ప్రెసిడెంట్ అంబటి శ్రీనివాస్ నేతలతో పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.కేవలం పద్మశాలిలకే కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజలను చైతన్యం చేసేందుకు ఎంతో కృషి చేశారని తెలిపారు.మలిదశ తెలంగాణ ఉద్యమం సమయంలో తన ఇంటినే కార్యాలయంగా చేసి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటానికి అండగా నిలిచారన్నారు.పద్మశాలిలు ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి సాధించాలనే ఆలోచనతో కేసీఆర్ అనేక కార్యక్రమాలు అమలు చేశారని అంబటి శ్రీనివాస్ వివరించారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ తీసుకొచ్చిన కార్యక్రమలను నిలిపివేయడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేసారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు,అఖిలభారత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తిరందాస్ యాదగిరి,గ్రేటర్ హైదరాబాద్ సంఘం సెక్రటరీ అంకం రాజు,యువజన సంఘం కోశాధికారి ముదిగొండ నర్సింగ్ సెక్రటరీలు దాసరి మధుసూదన్,పులిపాటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందమళ్ళ ఆనంద్ గౌడ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి ప్రభు పూజారితో పాటు రాష్ట్ర నాయకులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 1969లో జరిగిన తొలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ అని పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమం సమయంలో తన ఇంటినే కార్యాలయంగా చేసి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటానికి అండగా నిలిచారన్నారు.

## స్వచ్ఛతే సంకల్పం పరిశుభ్రతే లక్ష్యం..

### గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్



**అందోల్ ప్రతినిధి,సెప్టెంబర్27(సూర్యరేఖ)** చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం గ్రామంలోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో స్వచ్ఛతహి సేవ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు.విద్యార్థులు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ జైపాల్ నాయక్ సూచించారు.డాక్టర్ సుధాకర్ నాయక్ ఐఆర్ఎస్ ఆదాయపన్నుశాఖ కమిషనర్ ఆదేశానుసారం బొమ్మరెడ్డిగూడెం 17వ వారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్,మాజీ కౌన్సిలర్ మోహన్ లాల్,జీవవైవిద్య పరిరక్షణ కమిటీ మెంబర్ మూడ్ శివజి,సంతోష్,దీక్ష మహారాజ్, సురేందర్, జాదావత్ శివాజీ,బాబులల్ సురేష్,చందు,రమేష్,అవినాష్ గౌతమ్ ,నేనావత్ సతీష్,జాదావత్ ప్రభు,మూడ్ పాండు,పీఈటి సోనేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

## అంజన్న సన్నిధిలో వరుణ్ తేజ్..



**కామారెడ్డి,సెప్టెంబర్27(సూర్యరేఖ)**కొణిదెల నాగబాబు ఎమ్మెల్సీ తనయుడు సినీ హీరో వరుణ్ తేజ్ ఆదివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వరుణ్ తేజ్ కు జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ఘన స్వాగతం పలికారు.పూజ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... బాబాయ్ స్థాపించిన జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు.మీరు చూపించిన అభిమానం ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకున్నారు.వరుణ్ తేజ్ కి కొండగట్టు మెయిన్ ముఖద్వారం ద్వారా భారీ ర్యాలీగా అంజన్న సన్నిధికి చేరుకున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కరీంనగర్ జిల్లా నాయకులు కాసారాజు పటేల్,జగిత్యాల జిల్లా నాయకులు బెక్కం జనార్ధన్,ఎలగందుల్లో అజయ్ కుమార్,అబ్బూరి ఆనంద్ రాజ్ గౌడ్,మారుతి,బత్తిని బాబుగౌడ్,పారిపల్లి కిషోర్,అఖిల్ తోపాటు జగిత్యాల రాయికల్ మెట్పల్లి కోరుట్ల చొప్పదండి ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు మామిడి సాయిలు, కామారెడ్డి జిల్లా నాయకులు ఎన్.మల్లేష్,మెదక్ నియోజకవర్గ నాయకులు రవితో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగామ కోఆర్డినేట్ గా మీసాల శ్రీనివాసరావు..




**నిజామాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**జనసేన పార్టీ నల్గొండ,ఖమ్మం ,వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడాల శ్రీనివాసరావు పోటీ చేస్తున్న తరుణంలో రాష్ట్ర నాయకత్వం పలు జిల్లాలకు కోఆర్డినేటర్లు నియమించారు.అందులో భాగంగా నిజామాబాద్ పట్టణానికి చెందిన నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి మీసాల శ్రీనివాసరావును జనగామ జిల్లా కోఆర్డినేటర్ గా రాష్ట్ర నాయకత్వం నియమించింది.వీరికి కామారెడ్డి జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు జాజారి దినేష్ కుమార్,కంచర్ల నర్సాగౌడ్,పి.సతీష్, ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు మామిడి సాయిలు,బాన్సువాడ నియోజకవర్గం నాయకులు రవీందర్ చౌహన్,పార్టీ సీనియర్ నాయకులు ఎన్. మల్లేష్,ప్రసాద్, అరవింద్,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఖమ్మం,వరంగల్,నల్గొండ జిల్లాలో జనసేన జిల్లాలో జనసేన పార్టీకి భారీ మెజార్టీ తెప్పించి గడాల శ్రీనివాసరావు గెలుపునకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## దాసరి పవన్ ను సన్మానించిన జనసేన నాయకులు.



**కామారెడ్డి,సెప్టెంబర్27(సూర్యరేఖ)** ఖమ్మం,నల్గొండ, వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గడాల శ్రీనివాసరావుకు మద్దతుగా వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ గా సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు పవన్ కళ్యాణ్ భక్తుడు పవన్ కళ్యాణ్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి పవన్ ను జనసేన పార్టీ సిద్దిపేట నియోజకవర్గ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో మంకాల శ్రీకాంత్,తప్పేట మల్లేశం,బండి పల్లి కృష్ణ,అక్కు మల్లేశం,తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ... దాసరి పవన్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.జనసేన పార్టీ అభ్యర్థి గడాల శ్రీనివాసరావును అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కార్యాచరణ రూపొందించాలని వారు ఆయనను కోరారు

# బాపూజీ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి..





ఉపకులపతి డా.దండ రాజిరెడ్డి

**ములుగు,సిద్దిపేట,సెప్టెంబర్ 27(సూర్యరేఖ)**శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు ,అభ్యున్నతికి కృషి చేసిన శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని బాపూజీ విగ్రహానికి ఉపకులపతి డా.దండ రాజిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉపకులపతి బాపూజీ సేవలను స్మరించుకున్నారు.ఉపకులపతి డా.దండ రాజిరెడ్డి మాట్లాడుతూ...శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజల హక్కులు,సామాజిక న్యాయం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు.తెలంగాణ ప్రాంత అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న అనేక మంది సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం దేశం అభివృద్ధి రెండో దశలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని ఉపకులపతి అన్నారు.భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నిరంతరం శిక్షణ కార్యక్రమాలు,నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుని,తమ నైపుణ్యాలను నవీకరించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు(ఏఐ),రిమోట్ సెన్సింగ్, జిఐఎస్,డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతికతలను ఉద్యాన రంగంలో వినియోగించడంపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు.సాంకేతికతను నేర్చుకోవడంతో పాటు, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయడం ద్వారా విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రైతుల సమస్యలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పరిష్కారాలు చూపే విధంగా విశ్వవిద్యాలయంలో పరిశోధనలు కొనసాగాలని డా.దండ రాజిరెడ్డి అన్నారు.ఉద్యాన రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు,విద్యార్థులు నిరంతరం సాంకేతిక పరిజ్ఞానాన్ని నవీకరించుకోవాలని సూచించారు. బాపూజీతో పాటు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు,సేవలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఏ.భగవాన్,పరిశోధనా విభాగం సంచాలకులు డాక్టర్ డి.లక్ష్మీనారాయణ ,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్డైరెక్టర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డా.ఎన్. సీనివాసన్,సహాయ కంప్ట్రోలర్ చెంచు రామయ్య,ఎ.ఇ. రమేష్, విద్యార్థులు,బోధన, బోధనేతర,అవుట్సోర్సింగ్ మరియు ఒప్పంద సిబ్బంది పాల్గొన్నారు.

## కీ.శే.రాగం సుజాత యాదవ్ కు నివాళు లర్పించిన బద్దం కొండలరెడ్డి మిత్రబృందం..



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్27(సూర్యరేఖ)**శేరిలింగంపల్లి నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్ స్టన్ పార్క్ విల్లాస్ క్లబ్ హౌస్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు మాజీ చైర్ పర్సన్ కీ.శే.రాగం సుజాత యాదవ్ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన పెద్దలకు బియ్యం ఇవ్వడం మరియు దేవాలయంలో గంట కట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి మదర్ సేవ సమితి సోషల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి,పాపిరెడ్డికాలనీ వార్డ్ మెంబర్ పొదుగు రాంబాబు,లింగారెడ్డి,ఎప్పి రెడ్డి,రమేష్,వెంకట్ రెడ్డి లు విచ్చేసి కీ.శే.రాగం సుజాత యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ...ప్రజా సేవలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన రాగం సుజాత యాదవ్ ఇక లేకపోవడం తీరని లోటని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## పార్టీ సీనియర్ నాయకుడు ఎన్నారై సన్మానించిన నౌసిలాల్ నాయక్



**కామారెడ్డి,సెప్టెంబర్27 (సూర్యరేఖ)**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్ఆర్ఐ బాలరాజ్ గౌడ్ ను మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాచారెడ్డి సొసైటీ చైర్మన్ నవసిలాల్ నాయక్ ఘనంగా సన్మానించారు. అనంతరం బాలరాజుగౌడ్ మాట్లాడుతూ...తన మిత్రుడు నౌసిలాల్ నాయక్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని అలాగే కాంగ్రెస్ పార్టీ కృషి చేయాలని ఆయన అన్నారు.కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని బాలరాజు కూడా అన్నారు

## సందడి చేసిన సినీనటి హెబ్బా పటేల్.. 'చెన్నై షాపింగ్ మాల్'10వ ఎగ్జిబిషన్ ప్రారంభం..






**కాప్రా,సెప్టెంబర్27(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజక వర్గ పరిధిలోని కాప్రా సర్కిల్ కుషాయిగూడ శ్రీలక్ష్మీ కన్వెన్షన్ హాలులో 'చెన్నైషాపింగ్ మాల్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన10వ ఫెస్టివల్ ఎగ్జిబిషన్ సేల్ను ప్రముఖ సినీ నటి హెబ్బా పటేల్ ప్రారంభించారు.గత 9 ఎగ్జిబిషన్లను ప్రజలు ఎంతో ఆదరించి విజయవంతం చేశారని,ఈ10వ ఎగ్జిబిషన్ను కూడా నగరవాసులు అదే రీతిలో ఆదరించాలని కోరారు.రానున్న దసరా, దీపావళి పండుగల వేళ కుటుంబ సభ్యులందరికీ కావాల్సిన వస్త్రాలు,నాణ్యమైన కలెక్షన్స్ ఒకే చోట సరసమైన ధరలకే లభించడం విశేషమని పేర్కొన్నారు .ఫ్యాక్టరీల నుంచి నేరుగా హోల్సేల్ ధరలకే అందిస్తున్నందున సామాన్యులకు ఇది చక్కటి అవకాశమన్నారు.27నుంచి అక్టోబర్19 వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో పట్టు,ఫ్యాన్సీ చీరలు, చిన్నారుల దుస్తులు,పురుషుల ధోతీలు,బెడ్ షీట్లు, కర్టెన్లతో సహా అన్ని రకాల గృహోపకరణ వస్త్రాలు ఈ ప్రదర్శనలో ఉన్నాయన్నారు.చెన్నై షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కుషాయిగూడతో పాటు బోడుప్పల్లోనూ ఈ ఎగ్జిబిషన్ సేల్ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చెన్నై షాపింగ్ మాల్ డైరెక్టర్ కృష్ణారావు,యాజమాన్య ప్రతినిధులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు..



**చెన్నూర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**తెలంగాణ ఉద్యమకారుడు,మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను భీమారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకుడు సిరిపురం మధుకర్ మాట్లాడుతూ...నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969లోనే మంత్రి పదవికి రాజీనామా చేసి, తెలంగాణ వాదాన్ని దేశవ్యాప్తంగా తీసుకెళ్లిన మహానాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుడిమల్ల నరహరి,అలకాటి తిరుపతి,బండి శ్రీరాములు,మచ్చ రమేష్,బండి సాయి కృష్ణ,రామళ్ల గణేష్,వేముల సాయి కృష్ణ, కొక్కుల రాము,కొక్కుల శేఖర్,రామళ్ల రాజ్ కుమార్, మచ్చ సురేష్,బరిబద్దల నరేష్,రామళ్ల శంకర్, మచ్చ తిరుపతి,బాసాని కొమురయ్య,గుడిమల్ల రవీందర్, చిప్ప సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ వాటర్ పైప్‌లైన్ పనులను పరిశీలించిన కౌన్సిలర్ మెరుగు రాము..

పనుల్లో నాణ్యత పాటించాలి..

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి..

అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేసిన కౌన్సిలర్..



**మరిపెడ,సెప్టెంబర్27(సూర్యరేఖ)** మరిపెడ మున్సిపాలిటీ 4వ వార్డులో అమృత్ వాటర్ పైప్‌లైన్ పనులను 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాము ఆదివారం పరిశీలించారు.4వ వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి ఇంటి ఎదురుగా కొనసాగుతున్న పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించి,పనుల పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అమృత్ పథకం ద్వారా చేపడుతున్న తాగునీటి పైప్‌లైన్ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని కౌన్సిలర్ సూచించారు.పైప్‌లైన్ పనుల కారణంగా రహదారులు,ఇళ్లకు వెళ్లే మార్గాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పనులు పూర్తయిన వెంటనే రోడ్లు,ఇతర ప్రాంతాలను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సంబంధిత అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎండీ బషీద్ ఖాన్,బల్లెం రవి,సోమేశ్వరరావు,మిల్ట్రీ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి

ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

**అందోల్ ప్రతినిధి,సెప్టెంబర్27(సూర్యరేఖ)** తెలంగాణ జాతిపిత పద్మశాలి ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు నిజాం నిరంకుశ పాలనపై పోరాటం చేసిన యోధుడు మాజీ మంత్రి తెలంగాణ తొలి మలదశ ఉద్యమ సర్వం త్యాగం చేసిన యోధుడు బహుజనుల స్ఫూర్తి ప్రదాత శ్రీఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పురస్కరించుకొని స్థానిక కొండా లక్ష్మణ్ బాపూజీ ఫల పరిశోధన కేంద్రం ఎంఆర్ఎస్ వద్ద సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ప్రతిష్ఠించిన బాపూజీ విగ్రహానికి పూలమాలలు అలంకరించి జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక పద్మశాలి శాసనసభ్యులు శ్రీచింతాప్రభాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి బాపూజీ సేవలను కొనియాడి అందరం ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించి ఘనంగా నివాళులర్పించారు.ఫల పరిశోధన కేంద్రం ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి,నాయకులు చింత సాయినాథ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొప్పెరి వెంకటహరి,హర కిషన్,గౌరవ అధ్యక్షులు గొంట్యాల పండరి,వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క రాఘవులు,కార్యదర్శి సోమ రమేష్, కోశాధికారి పోల పుండరీకం,ఉపాధ్యక్షులు కొడపాక యాదగిరి,మునిపల్లి విశ్వనాథం,గంజి జానకిరామ్, తాటికొండ వెంకటేశం,ముఖ్య సలహాదారు యాగ్ని మురళి,సోలాపురం లక్ష్మణ్,సంఘపురం రాజేంద్రప్రసాద్ ఆర్ లక్ష్మి పాలడుగు నరేందర్ అందే యాదగిరి,సగం సంగమేశ్వర్,బూస మల్లేశం, సీతారామతీర్థం పిసికే పద్మారావు,వివిధ బీసీ కుల సంఘాల నాయకులు,కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## కార్మిక సమస్యల పరిష్కారంలో జాప్యమెందుకు.?

12వ వేతన ఒప్పందం..సీఎంపీఎఫ్ ఖాతాలపై సీఐటీయూ గళం

సింగరేణి ఆర్థిక బలోపేతానికి చర్యలు చేపట్టాలని డిమాండ్



**మందమర్రి,సెప్టెంబర్27(సూర్యరేఖ)**సింగరేణి కార్మికుల వేతనాలు, సీఎంపీఎఫ్ ఖాతాలు, రక్షణ పరికరాల వంటి కీలక సమస్యలపై యాజమాన్యం,కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ)నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మందమర్రిలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్,బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి మాట్లాడుతూ...12వ వేతన ఒప్పందం కోసం కార్మికులు ఎదురుచూస్తున్నప్పటికీ ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం వెలువడలేదని నాయకులు పేర్కొన్నారు.వేతన ఒప్పందం ముగిసి మూడు నెలలు దాటిన నేపథ్యంలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఈ అంశంపై స్పందించాలని కోరారు. కార్మికుల సీఎంపీఎఫ్ ఖాతాల్లో 2025--26 సంవత్సరానికి సంబంధించిన నిల్వలు ఆరు నెలలుగా అప్‌డేట్ కాలేదని సీఐటీయూ నాయకులు ఆరోపించారు.అక్టోబర్‌లోగా ఖాతాలను అప్‌డేట్ చేయకపోతే సీఎంపీఎఫ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సింగరేణి నుంచి డివిడెండ్ రూపంలో నిధులు తీసుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్థ ఆర్థిక బలోపేతానికి కూడా సహకరించాలని వారు కోరారు.కార్మికులకు బాట బూట్లు, వర్షాకాలం--ఎండాకాలం దుస్తుల పంపిణీలో జాప్యం జరుగుతోందని నాయకులు పేర్కొన్నారు. కార్పొరేట్ స్ట్రక్చర్ సమావేశాల్లో కార్మికుల సమస్యలను ప్రస్తావించి పరిష్కారం సాధించాల్సిన అవసరం ఉందన్నారు.కార్మిక సమస్యలపై అవగాహన పెంచడంతో పాటు భవిష్యత్ నాయకత్వాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.సమావేశంలో గని సెక్రటరీలు బుద్ధ సురేష్,భేతి భరత్,నాగవల్లి శ్రీధర్,పసునూటి శ్రీకాంత్,బద్రి ఆదర్శ్,ఎన్నం ప్రశాంత్,పిట్ అధ్యక్షుడు బోనాల మహేందర్,బాసబోయిన కుమారస్వామి, కుక్కల శ్రీనివాస్,ధనశెట్టి సురేష్,వేముల రాహుల్, చైతన్యరెడ్డి,కలవల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం..

శంకరమ్మ పాలనా వైభవాన్ని చాటుతున్న పురాతన బురుజు

చారిత్రక కట్టడాలను సంరక్షించుకోవాలి:

సర్పంచ్ పావని నరేందర్ గౌడ్



**మెదక్ జిల్లా,పాపన్నపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)**పాపన్నపేట ప్రాంత ఘన చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన పురాతన రాతి కట్టడాలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ అన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పాపన్నపేటలోని కుమ్మరి గైనీ వద్ద ఉన్న పురాతన బురుజును ఎంపీడీఓ విష్ణువర్ధన్,గ్రామ ప్రజలతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ. ..రాయబాగిన్ రాణి శంకరమ్మ పాలించిన ప్రాంతంగా పాపన్నపేటకు ప్రత్యేకమైన చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. నాటి పాలనకు సంబంధించిన పురాతన కట్టడాలను ప్రభుత్వం, ప్రజల సహకారంతో సంరక్షించుకుంటే అవి భవిష్యత్ తరాలకు మన ఘనమైన చరిత్రను తెలియజేసే సాక్ష్యాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారిణి హిమచందన,బీట్ అధికారిణి శారద,పంచాయతీ కార్యదర్శి నయీమ్,పాపన్నపేట ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ శ్రీవినాయక అసోసియేషన్ గణేష్ నిమజ్జన..

శోభాయాత్రలో పాల్గొన్న డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది శ్రవణ్ రెడ్డి



**హబ్సిగూడ,సెప్టెంబర్27(సూర్యరేఖ)**హబ్సిగూడ స్ట్రీట్ నంబర్1లోని సాయిబాబా టెంపుల్ శ్రీవినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జనోత్సవ శోభాయాత్ర ఘనంగా జరిగింది.హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 1 నుంచి ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన ఈ శోభాయాత్రలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన కంది శ్రవణ్ రెడ్డిని ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ నానపురం శివరాజ్ మాదిగ శాలువాతో సత్కరించి స్వాగతించారు.గణేష్ మండపం వద్ద చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు కంది శ్రవణ్ రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం డీజే సంగీతం,భక్తుల జైజై నినాదాల మధ్య యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ గణనాథుడిని ఊరేగింపుగా ట్యాంక్ బండ్‌కు తరలించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గన్నారం విజయ్ కుమార్, రామాలయం ఛైర్మన్ చింతల బాబూరావు, నానపురం జయరాజ్,గుంటి వెంకటేష్,మనోహర్, నానపురం బాబూరావు,ఉత్సవ కమిటీ సభ్యులు గుంటి సాయి,టింకు,మేకల శివ,వినోద్,సాయి ప్రసాద్,శరత్,తరుణ్ రాజ్,ఆశిష్ వర్ధన్,అవినాష్, నాగేష్,రింకు,చరణ్,పింటు,సోను తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం..విద్యార్థులతో 2కే రన్..

'హెల్తీ ఇండియా--హ్యాపీ ఇండియా'కార్యక్రమం..






**హైదరాబాద్,సెప్టెంబర్27 (సూర్యరేఖ)**హైదరాబాద్ లోని మీర్పేట్ హెచ్ బికాలనీ శ్రీచైతన్య విద్యాసంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న'స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్'లో భాగంగా సెప్టెంబర్ నెలకు 'హెల్తీ ఇండియా--హ్యాపీ ఇండియా'కార్యక్రమాన్ని చేపట్టారు.విద్యార్థుల శారీరక,మానసిక ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పించారు.ఆరోగ్య పరిరక్షణలో భాగంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బందితో నిర్వహించిన 2కే రన్ ఉత్సాహంగా సాగింది.బి.ఎస్.రావుభవన్,మీర్పేట్ హెచ్ బికాలనీ, మౌలాలీలో విద్యార్థినులతో నిర్వహించిన 2కే రన్‌ను జోన్ కోఆర్డినేటర్ ప్రవీణ్,ప్రిన్సిపల్ మల్లిక,డీన్ ప్రవీణ్, ఇన్‌చార్జీలు సతీష్,ఉషశ్రీ,ఆదిలక్ష్మి పాఠశాల జెండా, స్పోర్ట్స్ జెండాలను ఊపి ప్రారంభించారు.పాఠశాల నుంచి ఎన్ఎఫ్‌సీ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు వెళ్లి తిరిగి పాఠశాలకు చేరుకునేలా రన్ నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందిని పీఈటీఎస్ జోన్ ఏజీఎం కృష్ణ,ఆర్ఐ శ్రీరాంరెడ్డి అభినందించారు.2కే రన్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు,సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యంగా ఉండేందుకు నడక, పరుగు ఎంతో అవసరమనే విషయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, శారీరక దృఢత్వానికి ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థల యాజమాన్యానికి బి.ఎస్.రావు భవన్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఉల్లాస్ పరీక్ష విజయవంతం

విద్యపై ఆసక్తితో ఉత్సాహంగా పరీక్ష రాసిన 100మంది అభ్యర్థులు..

మహిళా సంఘాల సభ్యులు,వృద్ధులు,పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో సందడిగా పరీక్ష కేంద్రాలు..





**రాజేంద్రనగర్,సెప్టెంబర్27 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ప్రాథమిక పాఠశాల,రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఉల్లాస్ పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. విద్యకు దూరమైన వారు తిరిగి అక్షరాస్యతను పెంపొందించుకోవాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరీక్షకు వివిధ వర్గాలకు చెందిన అభ్యర్థులు ఉత్సాహంగా హాజరై పరీక్ష రాశారు.స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులతో పాటు వృద్ధులు,పురుషులు,ఇతర అభ్యర్థులు పరీక్షలో పాల్గొని తమ విద్యా సామర్థ్యాలను పరీక్షించుకున్నారు.మొత్తం 100 మంది అభ్యర్థులు ఈరోజు ఉల్లాస్ పరీక్షకు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.పరీక్ష కేంద్రాలకు ఉదయం నుంచే అభ్యర్థులు చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది.వయస్సుతో సంబంధం లేకుండా విద్యను అభ్యసించాలనే ఆసక్తితో వృద్ధులు సైతం పరీక్షకు హాజరుకావడం అందరినీ ఆకట్టుకుంది.మహిళా సంఘాల సభ్యులు కూడా ఉత్సాహంగా పరీక్ష రాసి తమలోని విద్యా నైపుణ్యాలను ప్రదర్శించారు.అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేశారు.పరీక్ష ప్రశాంతంగా,సజావుగా జరిగేలా నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షించారు.ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువు,రాతపై అవగాహన పెంపొందించడంతో పాటు,రోజువారీ జీవితంలో అక్షరాస్యత ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రభుత్వ పథకాలు, బ్యాంకింగ్ సేవలు,ఆరోగ్య సేవలు,రోజువారీ అవసరాలకు సంబంధించిన సమాచారాన్ని స్వయంగా చదివి అర్థం చేసుకునేలా అక్షరాస్యత ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.విద్యపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని డీపీఓ స్వాతి,సీఓలు లక్ష్మణ్,వంశీ,వనరుల వ్యక్తులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.పరీక్ష నిర్వహణలో సంబంధిత సిబ్బంది,స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు,వాలంటీర్లు సహకరించారు.ఉల్లాస్ పరీక్ష విజయవంతంగా నిర్వహించడంతో నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## దాసరి జంగమ్మ దశదిన కర్మకు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరు..

కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి

జంగమ్మ సేవా భావం,క్రమశిక్షణ,నిజాయితీ,కుటుంబ విలువలు ఆదర్శనీయమని స్మరణ..




**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** దాసరి జంగమ్మ ఈ నెల 16న పరమపదించగా,ఆమె దశదిన కర్మ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై దాసరి జంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి జంగమ్మ జీవితాన్ని స్మరించుకుంటూ ఆమె సేవా భావం,కష్టపడి పనిచేసే తత్వం,కుటుంబం పట్ల చూపిన అంకితభావాన్ని గుర్తుచేశారు.తన పిల్లలను సత్ప్రవర్తనతో,ఉన్నతమైన విలువలతో పెంచుతూ వారికి మంచి కుటుంబ విలువలను అందించేందుకు జంగమ్మ చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.జీవితాంతం ఆమె పాటించిన క్రమశిక్షణ, నిజాయితీ, కష్టపడి పనిచేసే స్వభావం కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.జంగమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## వనదుర్గమ్మ సన్నిధిలో టీజీపీఎస్సీ చైర్మన్

కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనం..ప్రత్యేక పూజలు



**మెదక్ జిల్లా,పాపన్నపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)**ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాభవాని అమ్మవారిని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు,సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం వనదుర్గాభవాని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి చైర్మన్ కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు..

మార్కండేయ టెస్ట్ ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి స్మరణ..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని రాజేంద్రనగర్‌లో మార్కండేయ టెస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ ప్రజల హక్కులు,సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు.ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం,సామాజిక చైతన్యం కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉసుకమూరి విజయ్ కుమార్ నేత,శ్యామల యాదగిరి నేత,శేఖర్ నేత,వెంకటేష్ నేత,రవి నేత,బండారి యాదగిరి నేత తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..

తెలంగాణ ప్రజల హక్కులు,సామాజిక న్యాయం కోసం బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయం..

పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ పద్మశాలి సంఘం నాయకులు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్27 (సూర్యరేఖ)**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భవన రుషి కాలనీలోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి తెలంగాణ పద్మశాలి సంఘం నాయకులు,కులబాంధవులు ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం తెలంగాణ పద్మశాలి సంఘం కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల హక్కుల కోసం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు.సమాజంలో సమానత్వం,స్వాభిమానం,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ సామాజిక మార్పు కోసం కృషి చేసిన బాపూజీ ఆశయాలు,ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ,ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి ,చేనేత కార్మికుల సంక్షేమం,సామాజిక సమానత్వం కోసం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం నాయకులు రాపోలు సత్తయ్య,దొంత రాజు,బండారి యాదగిరి,బిర్రు రాధాకృష్ణ, మునిగపాటి విష్ణు,కొంపల్లి జగదీష్,సామల యాదయ్య,రెబ్బ ప్రవీణ్ కుమార్,నోముల శేఖర్,కోట శ్యామ్ కుమార్,ఏర్వ కుమారస్వామి,విడెం రమేష్,శిరందాస్ నరేందర్,శిరందాస్ ప్రభాకర్,మల్లేష్,పులి లక్ష్మణ్ ప్రసాద్‌తో పాటు చేనేత కార్మిక సంఘం నాయకులు,పద్మశాలి సంఘం ప్రతినిధులు,కులబాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి..

అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలి..

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య,మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్



**మరిపెడ,సెప్టెంబర్27(సూర్యరేఖ)** దళిత,గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య,మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్ చేశారు.ఆదివారం గుండెపుడిలో నిర్వహించిన సీపీఎం శాఖ సమావేశంలో వారు మాట్లాడారు. దళిత,గిరిజన యువతీ యువకులకు అంబేద్కర్ అభయహస్తం పథకం కింద రూ.12లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు.గిరిజన తండాలకు రెవెన్యూ హోదా కల్పించిరహదారులు,డ్రైనేజీలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు,పల్లె దవాఖానాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.గతంలో తీసుకున్న అసైన్డ్ భూములను అర్హులకు తిరిగి ఇవ్వడంతో పాటు చట్టప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరారు.సామాజిక అసమానతలు,కుల వివక్షపై గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బోడపట్ల రాజశేఖర్,నాయకులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి,షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా సతీష్

యువమోర్చా జిల్లా కార్యవర్గంలో చోటు..పార్టీ బలోపేతానికి కృషి చేస్తా:

సుంకరి సతీష్



**మెదక్ జిల్లా,పాపన్నపేట,సెప్టెంబర్ 27 (సూర్యరేఖ)**భారతీయ జనతా యువ మోర్చా మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు.ఈ కార్యవర్గంలో పాపన్నపేట మండల కేంద్రానికి చెందిన సుంకరి సతీష్‌కు జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు.తనకు అప్పగించిన బాధ్యతలపై సుంకరి సతీష్ మాట్లాడుతూ...పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు .యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ, యువమోర్చాను మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.జిల్లా యువమోర్చా,పార్టీ నాయకత్వం తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన వైస్ చైర్‌పర్సన్ సునీత రవీందర్‌రెడ్డి..

గంధసిరి బుచ్చయ్య కుటుంబానికి పరామర్శ..

ముదిరెడ్డి కమలమ్మ కుటుంబానికి సానుభూతి..

రిటైర్డ్ ఉపాధ్యాయుడు నామాను పరామర్శించిన వైస్ చైర్‌పర్సన్



**మరిపెడ,సెప్టెంబర్27(సూర్యరేఖ)** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో బాధిత కుటుంబాలను మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సానుభూతి,భరోసా కల్పించారు.మున్సిపాలిటీ 13వ వార్డులో గంధసిరి బుచ్చయ్య సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొన్న సునీత రవీందర్‌రెడ్డి,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే వార్డుకు చెందిన సీనియర్ నాయకులు ముదిరెడ్డి లక్ష్మారెడ్డి మాతృమూర్తి ముదిరెడ్డి,ముదిరెడ్డి నరేష్ రెడ్డి నాయనమ్మ కమలమ్మ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.అదేవిధంగా 7వ వార్డుకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు నామా ఇటీవల గుండె సంబంధిత వైద్యం చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో 7వ వార్డు కౌన్సిలర్ మాందన్ కాంతమ్మ,కాంగ్రెస్ సీనియర్ మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష్,కోఆప్షన్ సభ్యులు గుండగాని వెంకన్న,నాయకులు మెంచు అశోక్‌గౌడ్,గంధసిరి వీరభద్రం, ముదిరెడ్డి నరేష్‌రెడ్డి,తాడూరి రమేష్,ప్రముఖ వ్యాపారి గోల్డ్ సతీష్, గంధసిరి లింగమూర్తి, గుండగాని వెంకన్న,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదర్‌గూడలో ఘనంగా మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షణ..

సర్జికల్ స్ట్రైక్ దేశ సైనికుల ధైర్యసాహసాలకు ప్రతీక: ప్రధాని నరేంద్రమోదీ

ఎర్రబోడ కాలనీలో బీజేపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించిన చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి




**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** హైదర్‌గూడ డివిజన్ పరిధిలోని బూత్ నంబర్ 214 ఎర్రబోడ కాలనీలో బీజేపీ సీనియర్ నాయకుడు కైల రవీందర్ రెడ్డి నివాసంలో ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ దేశ ప్రజల సానుకూల ప్రయత్నాలు, దేశం సాధిస్తున్న విజయాలు,చారిత్రక ఘట్టాలను ప్రజలతో పంచుకునే వేదికగా మన్ కీ బాత్ కార్యక్రమం కొనసాగుతోందని పేర్కొన్నారు.2016సెప్టెంబర్ 28,29 తేదీల్లో భారత సైన్యం నియంత్రణ రేఖను దాటి పాకిస్థాన్ ప్రాంతంలోని ఉగ్రవాద స్థావరాలపై నిర్వహించిన సర్జికల్ స్ట్రైక్‌కు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆ ఘటనను ప్రధాని ప్రస్తావించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం చేపట్టిన ఆ చర్య ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైందని,ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం తన వైఖరిని స్పష్టంగా చాటిందని తెలిపారు.గతంలో ఉగ్రవాద దాడుల కారణంగా దేశం తీవ్రంగా నష్టపోయిందని,ఆ పరిస్థితులకు ప్రతిస్పందనగా సర్జికల్ స్ట్రైక్ వంటి నిర్ణయాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.గత పదేళ్లలో బాలాకోట్ వైమానిక దాడి నుంచి ఆపరేషన్ సిందూర్ వరకు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం తన వైఖరిని స్పష్టంగా తెలియజేస్తూ వస్తోందని ప్రధాని పేర్కొన్నారు.ఉగ్రవాదంపై భారత్ తీసుకుంటున్న చర్యలను ప్రపంచం గమనిస్తోందని అన్నారు.2008 సెప్టెంబర్ 13న ఢిల్లీలో జరిగిన వరుస పేలుళ్లు,2008 నవంబర్ 26న జరిగిన ముంబై ఉగ్రదాడులను కూడా ప్రధాని ప్రస్తావించారు.ఉగ్రవాద దాడుల వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొంటూ,వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు.అమెరికాలో జరిగిన 9/11 ఉగ్రదాడిలో భారతీయులు కూడా ప్రాణాలు కోల్పోయారని,2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం అమెరికా పర్యటన సందర్భంగా న్యూయార్క్‌లో బాధితులకు నివాళులర్పించిన విషయాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనితా రెడ్డి,రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయ కార్యదర్శి సాబాధ విజయ్ కుమార్,నల్లింగ్ రమేష్,కుక్కునూరి కిరణ్ చారి,కాసోజు మల్లేష్ చారి,ఎల్.వెంకటేష్,సాయితేజ రెడ్డి,కె.హేమంత్ రెడ్డితో పాటు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయం..

మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి

నూతన 'రేణుస్ బ్యూటీ పార్లర్' ప్రారంభం..



**మరిపెడ,సెప్టెంబర్27(సూర్యరేఖ)**మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.మరిపెడ ఆమె పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేణుస్ బ్యూటీ పార్లర్‌ను మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డితో కలిసి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పార్లర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.పట్టణ ప్రజలకు అందుబాటులో ఆధునిక సౌందర్య సేవలను అందిస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని ఆమె ఆకాంక్షించారు.మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగుతూ ఆర్థికంగా ఎదగడం అభినందనీయమని పేర్కొన్నారు.నూతనంగా ప్రారంభించిన బ్యూటీ పార్లర్ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్లర్ నిర్వాహకులు,వారి కుటుంబ సభ్యులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గగన్‌పహాడ్‌లో గణేశుడి లడ్డూకు భారీ ధర







రూ.2,77,781లకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న టి.సంపూర్ణబాయ్

వరుసగా ఆరుసార్లు లడ్డూను సొంతం చేసుకున్న బాయమ్మ..

– ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అభినందనలు

**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ):** గగన్‌పహాడ్ బస్తీలోని శ్రీశివ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సమక్షంలో గణేశుడి పవిత్ర లడ్డూ ప్రసాదం వేలంపాటను నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్వయంగా వేలంపాట నిర్వహించడంతో కార్యక్రమం మరింత ఆసక్తికరంగా సాగింది.లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకునేందుకు పలువురు పోటీపడగా,చివరకు టి.సంపూర్ణబాయ్(బాయమ్మ)రూ .2,77,781లకు లడ్డూను దక్కించుకున్నారు.హోరాహోరీగా సాగిన వేలంపాటలో మాజీ కౌన్సిలర్ కిష్టయ్యగౌడ్,శీలం జగన్మోహన్ రెడ్డి,సూరెడ్డి సాయిరెడ్డి,సద్గుణచారి,నాగరాజు తదితరులు పోటీపడ్డారు.చివరికి బాయమ్మ అత్యధిక ధరకు లడ్డూ ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు.వరుసగా ఆరుసార్లు గణేశుడి లడ్డూను దక్కించుకోవడం విశేషంగా నిలిచింది.వేలంపాట అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆమెను అభినందించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలకు,ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.గగన్‌పహాడ్ ప్రాంతంలో గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.లడ్డూ వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయాలను కొనసాగించడం సంతోషకరమన్నారు.గణేశుడి ఆశీస్సులతో గగన్‌పహాడ్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన శ్రీశివ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులను,భక్తులను,స్థానిక ప్రజలను ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా టి.సంపూర్ణబాయ్ మాట్లాడుతూ... దివ్య లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం తన పూర్వజన్మసుకృతమని, స్వామివారి కృపతో గగన్ పహాడ్ బస్తి ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.

# డ్రైవర్ల సంక్షేమం కోసం ఏకతాటిపైకి ఆటో స్టాండ్ నాయకులు.





డ్రైవర్లకు రూ.50లక్షల ప్రభుత్వ బీమా,కుటుంబాలకు ఆరోగ్య రక్షణ కల్పించాలి..

సహజ మరణం సంభవించినప్పుడు కుటుంబానికి రూ.20లక్షల ఆర్థిక సహాయం అందించాలి..

**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**డ్రైవర్ల సంక్షేమం,వారి కుటుంబాల ఆర్థిక భద్రత,ఆరోగ్య రక్షణ కోసం ఆటో స్టాండ్ నాయకులు ఏకతాటిపైకి వచ్చారు.కాటేదాన్ హనుమాన్ ఆటో స్టాండ్‌తో పాటు వివిధ ఆటో స్టాండ్ల నాయకులు,డ్రైవర్లు సమావేశమై డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు,వారి కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలపై విస్తృతంగా చర్చించారు. సంవత్సరాల తరబడి కష్టపడి వాహనాలు నడుపుతూ కుటుంబాలను పోషిస్తున్న డ్రైవర్లకు ప్రమాదాలు,అనారోగ్యం,వృద్ధాప్యం లేదా సహజ మరణం సంభవించిన సందర్భాల్లో సరైన ఆర్థిక భద్రత లేకపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు.డ్రైవర్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రభుత్వం నుంచి సామాజిక భద్రత కల్పించేందుకు ప్రత్యేక డ్రైవర్ల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.డ్రైవర్ల సంక్షేమం కోసం మూడు ప్రధాన డిమాండ్లపై ఏకతాటిపై నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ డ్రైవర్ల సంక్షేమ సమైక్య ప్రతినిధులు తెలిపారు. తెలంగాణలో లైసెన్స్ కలిగిన ప్రతి డ్రైవర్‌కు రూ.50లక్షల ప్రభుత్వ బీమా రక్షణ కల్పించాలని మొదటి డిమాండ్‌గా పేర్కొన్నారు.డ్రైవర్‌తో పాటు అతని కుటుంబ సభ్యులకు అనారోగ్యం వచ్చినప్పుడు డ్రైవర్ లైసెన్స్ ఆధారంగా ప్రభుత్వ పరంగా ఆరోగ్య రక్షణ,వైద్య సహాయం అందించాలని రెండో డిమాండ్ చేశారు.అదేవిధంగా 30నుంచి 40సంవత్సరాల పాటు కష్టపడి పనిచేసిన డ్రైవర్ సహజ మరణం పొందిన సందర్భంలో అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా డ్రైవర్ లైసెన్స్ ఆధారంగా ప్రభుత్వం నుంచి రూ.20లక్షల ఆర్థిక సహాయం అందించాలని మూడో డిమాండ్‌గా తెలిపారు.డ్రైవర్లు కేవలం వాహనాలు నడిపే వ్యక్తులు మాత్రమే కాదని,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో,ప్రజా రవాణాలో,సరుకు రవాణాలో ప్రతిరోజూ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.డ్రైవర్ల కష్టానికి తగిన గౌరవంతో పాటు భద్రత,ఆరోగ్య రక్షణ,కుటుంబ ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.డ్రైవర్ల సంక్షేమం కోసం త్వరలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోని డ్రైవర్లను ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మూడు ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని జీవో జారీ చేసే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరంతర పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.డ్రైవర్ల హక్కులు, గౌరవం,భద్రత కోసం ప్రతి డ్రైవర్ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆటో స్టాండ్ కాటేదాన్‌కు చెందిన యు.విజయ్ కుమార్,మనోజ్ రెడ్డి,గణేష్ చారి, ఎల్.జగన్,శంకర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాండురంగ రుక్మిణి సమేత స్వామివారి కల్యాణ మహోత్సవం..





బాబుల్‌రెడ్డినగర్‌లో ఘనంగా పల్లకి సేవ..ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎస్.వెంకటేష్

భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న భక్తులు..

**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్‌లో కొలువుదీరిన శ్రీ పాండురంగ రుక్మిణి సమేత దేవాలయంలో స్వామివారి పల్లకి సేవ,కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్,కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణంలో స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించిన అనంతరం వేద మంత్రోచ్చారణల నడుమ పాండురంగ రుక్మిణి సమేత స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.అనంతరం స్వామివారి పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ కలియుగంలో భక్తుల కోరికలను తీర్చే ప్రత్యక్ష దైవంగా శ్రీ పాండురంగ స్వామివారిని భక్తులు కొలుస్తారని అన్నారు.పాండురంగ స్వామివారి అవతార చరిత్ర అత్యంత విశిష్టమైనదని,తల్లిదండ్రుల సేవనే పరమావధిగా భావించిన పుండరీకుడి భక్తికి మెచ్చిన శ్రీకృష్ణ పరమాత్మ ఇటుకపై నిలబడి విఠలుడిగా వెలసిన మహత్తరమైన చరిత్ర పండరీనాథుడి క్షేత్రంతో ముడిపడి ఉందని తెలిపారు.తల్లిదండ్రుల పట్ల భక్తి,సమాజంలో సమభావం,నిష్కామ సేవ వంటి గొప్ప విలువలను పాండురంగ మహత్యం మనకు తెలియజేస్తుందని అన్నారు.మహారాష్ట్రలోని పండరీపూర్ నుంచి బాబుల్‌రెడ్డినగర్ వరకు విఠల్ నామస్మరణతో పండరీనాథుడి దివ్య మంగళ రూపాన్ని స్మరించుకోవడం భక్తుల అదృష్టమని పేర్కొన్నారు.భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలిస్తే కుటుంబాల్లో సుఖశాంతులు,ఆయురారోగ్యాలు చేకూరాలని ఆకాంక్షించారు .బాబుల్‌రెడ్డినగర్ పరిసర ప్రాంతాల ప్రజలపై,భక్తులపై పాండురంగ రుక్మిణి సమేత స్వామివారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పండరీనాథుడిని ప్రార్థిస్తున్నట్లు ఎస్.వెంకటేష్ తెలిపారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు, మహిళలు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.





## ఫ్యూచర్ సిటీ కాదు..అది ఫార్మాసిటీనే: కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంది..

శంషాబాద్‌లో బీఆర్ఎస్‌లో పలువురి చేరిక..

కేటీఆర్ సమక్షంలో పార్టీ కండువాలు

**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.ఆదివారం శంషాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్,మణికొండ ప్రాంతాలకు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు .హైదరాబాద్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా డీజేలు,పాటలపై ఆంక్షలు విధించడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఘటనలు చోటుచేసుకుంటే వాటిని నివారించడంతో పాటు నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల స్వభావాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని,ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచి అనంతరం కాంగ్రెస్‌లో చేరిన నాయకులను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాజేంద్రనగర్ మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పార్టీ మారడంపై కూడా కేటీఆర్ విమర్శలు చేశారు.సుల్తాన్‌పూర్,ఘన్సీమియాగూడ భూముల వ్యవహారాల కారణంగానే ఆయన కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ ఆరోపించారు.అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణను ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించలేదు.హైదరాబాద్‌లో విద్యుత్ సరఫరా,శాంతిభద్రతలు వంటి అంశాలపై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు .పరిశ్రమల నిర్వాహకుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదులను ప్రభుత్వం పరిశీలించాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎయిర్‌పోర్ట్ మెట్రోకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని,కాంగ్రెస్ ప్రభుత్వం దానిని రద్దు చేసిందని కేటీఆర్ విమర్శించారు.మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,మురుగునీరు మూసీలోకి చేరకుండా ఎస్టీపీల నిర్మాణం పూర్తిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.తాము చేపట్టిన పాదయాత్ర సందర్భంగా చిన్నారులు సైతం తమ కిడ్డీ బ్యాంకుల్లోని డబ్బులను తీసుకుని ముఖ్యమంత్రి వద్దకు అందించాలని కోరారని కేటీఆర్ తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించామని పేర్కొన్నారు.హైడ్రా చర్యలపై కూడా కేటీఆర్ ప్రశ్నలు సంధించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పట్నం మహేందర్ రెడ్డిల ఫామ్‌హౌస్‌లు హైడ్రాకు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఫ్యూచర్ సిటీపై కేటీఆర్ విమర్శలు చేస్తూ అది ఫార్మాసిటీ పేరుతో చేపట్టిన ప్రాంతమేనని వ్యాఖ్యానించారు.ఇటీవల తాను 'దివ్యపరడైజ్' సినిమా చూశానని,మూడు గంటల సినిమాలో కేసీఆర్ పాత్ర కొద్దిసేపే ఉన్నప్పటికీ ప్రజల నుంచి స్పందన వచ్చిందని కేటీఆర్ అన్నారు.అధికారం కోల్పోయినప్పటికీ కేసీఆర్‌పై ప్రజల్లో అభిమానం,ఆదరణ కొనసాగుతోందని ఆయన వ్యాఖ్యానించారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి,కొత్వాల్‌గూడ డివిజన్ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్,శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి,సీనియర్ బీఆర్ఎస్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి,పోరెడ్డి ధర్మారెడ్డి,ఎర్రోళ్ల యాదయ్య,సదాల వెంకట్ రెడ్డి,శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు,నార్సింగి అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,మణికొండ పార్టీ అధ్యక్షుడు సీతారాం,నాయకులు చెక్కల ఎల్లయ్య,బుర్కుంట సతీష్,గుమ్మడి కుమార్,డి.రమేష్ ముదిరాజ్,మమ్మద్ జహీరుద్దీన్,నోముల రాము యాదవ్,మురళీధర్ రెడ్డి,దీపామల్లేష్ ముదిరాజ్,రాహుల్,రఘుయాదవ్,శివముదిరాజ్,మంచర్ల శ్రీనివాస్,రాజశేఖర్ గౌడ్,మురళిగౌడ్,రమేష్,వెంకట్ రెడ్డి,హనుమంతు,గుంటి చరణ్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో కుల,మత ఉన్మాదంపై పోరాడాలి

పాలస్తీనా,గాజా,ఇరాన్‌పై యుద్ధాలను వ్యతిరేకిద్దాం..

ప్రపంచ శాంతిని కాంక్షిద్దాం ర్యాలీ నిర్వహించి భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన పీడీఎస్‌యూ,పీ వైఎల్,పీ ఓ డబ్ల్యూ నాయకులు



**నారాయపేట్,సెప్టెంబర్27(సూర్యరేఖ):** కుల,మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజలను విభజించే శక్తులకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలని పీ వైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ,పీ ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి పిలుపునిచ్చారు.భగత్‌సింగ్ జయంతి సందర్భంగా పీడీఎస్‌యూ,పీ వైఎల్,పీ ఓ డబ్ల్యూ సంఘాల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పి.రామకృష్ణ,జయలక్ష్మి మాట్లాడుతూ భగత్‌సింగ్ కేవలం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవకారుడు మాత్రమే కాదని,కుల,మత వివక్షలు లేని సమానత్వ సమాజాన్ని ఆకాంక్షించిన యువతకు స్ఫూర్తిదాతగా నిలిచారని పేర్కొన్నారు.కులం,మతం పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలకు వ్యతిరేకంగా యువత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.శాస్త్రీయ ఆలోచన,సామాజిక సమానత్వం,ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి అని అన్నారు.ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాలు సామాన్య ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని వారు పేర్కొన్నారు.పాలస్తీనా,గాజా, ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధాలను వ్యతిరేకిస్తూ ప్రపంచ శాంతి కోసం ప్రజలు గొంతెత్తాలని పిలుపునిచ్చారు.అంతర్జాతీయ సమస్యలకు యుద్ధాలు పరిష్కారం కాదని,ప్రజల ప్రాణాలు,హక్కులు,శాంతికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.భగత్‌సింగ్ ఆశయాలను కేవలం నినాదాలకే పరిమితం చేయకుండా కుల వివక్ష,మత విద్వేషం,సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని అన్నారు.విద్యార్థులు,యువత,మహిళలు ఐక్యంగా ముందుకు వచ్చి సామాజిక న్యాయం,సమానత్వం,శాంతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహా,పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్,పీ వైఎల్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్,జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధు తదితరులు మాట్లాడారు.పీ వైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్,జె.రాము,జిల్లా నాయకులు కృష్ణ,శ్రీను,రవి,పీడీఎస్‌యూ నాయకులు శివ,శ్రీలత,చింటూ, రమేష్,చంద్రకళ,పీ ఓ డబ్ల్యూ జిల్లా నాయకురాలు సునీత,సావిత్రమ్మ, లక్ష్మి,రాధమ్మ, లలిత,చంద్రకళ,దస్తమ్మ,గజాలమ్మ,అరుణ,లక్ష్మి,పద్మతో పాటు విద్యార్థులు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రి అందుబాటులో లేదు

నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

ఆసుపత్రి సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు: తెలంగాణ రక్షణ సేన




**నారాయణపేట,సెప్టెంబర్27 (సూర్యరేఖ):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితిపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి సేవలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో నారాయణపేట జిల్లాలోని ప్రజలు వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో పేద,మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే జిల్లా ఆసుపత్రి పరిస్థితిని సమీక్షించి అవసరమైన మౌలిక వసతులు,వైద్యులు,వైద్య సిబ్బంది,మందులు ,అత్యవసర వైద్య సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.జిల్లా ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ వైద్యం స్థానికంగానే అందేలా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా జిల్లా ఆసుపత్రిని బలోపేతం చేయాలని అన్నారు.ప్రభుత్వం స్పందించి ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెబండ నర్సిములు,జిల్లా నాయకులు నర్సాపూర్ లాలప్ప,రఘు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713